ప్రజాశక్తి

ఆదివారం 7 మే 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

నానుతున్న పంటలు

- మొక్కజొన్నకు ఫంగస్
- రంగు మారుతున్న మిర్చి
- ప్రజా ప్రతినిధుల పరామర్శకు నోచుకోని రైతులు
- అధికారుల మొక్కుబడి పరిశీలన

ఫిరంగిపురం మండలం బేతపూడిలో తడిసిన మిర్చిని ఆరబెడుతున్న రైతులు

ప్రజాశక్తి -గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉపరితల ద్రోణి ప్రభావంతో గుంటూరు, పల్నాడు జిల్లాలో వర్షాలు కొనసాగుతున్నాయి. పలు మండలాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. వర్షాలతో చేతికి అందివచ్చిన పంట నీటిపాలైంది. వర్షాలు రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. రెండు జిల్లాల పరిధిలో రబీ సీజన్‌లో 94 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. ఇందులో గుంటూరు జిల్లాలో 60 వేల ఎకరాలు, పల్నాడుజిల్లాలో 34 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయగా. ఇందులో దాదాపు 80 శాతం కోశారు. ఇంకా 20 శాతం వరకు పొలంలో ఉంది.కోసిన పంట వర్షాలకు తడిసి కండెలు, గింజలు బూజు (ఫంగస్) వస్తున్నాయి. తేమతో మొక్కజొన్న కండెలకు బూజుపట్టి ఎవ్వరూ కొనడంలేదని రైతులు వాపోతున్నారు. గత వారం రోజులుగా వర్షాలతో

రైతులు అల్లాడుతుంటే మంత్రులు,ప్రజాప్రతినిధులు రైతులను పరామర్శించలేదు. గత నెలాఖరు వరకు జగనన్న నువ్వే మా నమ్మకం అని ఇంటింటికి తిరిగిన ప్రజా ప్రతినిధులు గత నెల 29 నుంచి వర్షాలు ప్రారంభం అయి రైతులు నష్టపోతున్నా కనీసం పరిశీలన చేసి పరిహారంపై ప్రభుత్వ పెద్దల దృష్టికితీసుకువెళ్లలేకపోతున్నారని రైతులు వాపోతున్నారు. జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులు నివేదికలు రూపొందించలేదు. ఈనెల 10వ తేదీ వరకు వర్షాలు కొనసాగుతాయని ఆ తరువాతనే నష్టం అంచనాలను రూపొందించాలని వ్యవసాయశాఖ

ఉన్నతాధికారులు సూచించారు. దీంతో వ్యవసాయ శాఖ అధికారులు మొక్కుబడి పరిశీలన చేస్తున్నారు. వర్షాలకు తడవకుండా పంటలను సురక్షితంగా ఇళ్లకు తెచ్చుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. కల్లాల్లో వున్న జొన్న, మొక్కజొన్న, మిర్చి పంటలకు అపార నష్టం వాటిల్లింది. కల్లాల్లో ఆరబోసిన మిర్చి తడిసిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారు. మిర్చి తడిసి రంగు మారుతోందని రైతులు వాపోతున్నారు.

2లో

34 కొనుగోలు కేంద్రాలు

మొక్కజొన్నకు తేమశాతం అడ్డంకి

2లో

బాలికలదే పైచేయి

టెన్త్ ఫలితాల్లో గుంటూరు 6వ, పల్నాడు 18వ స్థానం - జూన్ 2నుండి అడ్వాన్స్ సప్లిమెంటరీ

గుంటూరు జిల్లాలో 77.40శాతం - పల్నాడు జిల్లాలో 69.47 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-గుంటూరు, నరసరావుపేట

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో విభజిత గుంటూరు జిల్లా 77.40 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 6వ స్థానంలో నిలిచింది.గతేడాది 71.47 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ సంవత్సరం దాదాపు 6 శాతం ఉత్తీర్ణత పెరిగింది. జిల్లాలో సంవత్సరం 26,205 మంది పరీక్ష రాశారు. వారిలో బాలురు 13,681 మందికిగాను 10,253 మంది, బాలికలు 12,524 మందికిగాను 10,030 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 20283 మంది ఉతీర్ణులయ్యారు. ఉత్తీర్ణులు అయిన వారిలో 15,974 మంది మొదటి తరగతిలో, 2988 మంది ద్వితీయ తరగతిలో, 1321 మంది తృతీయ తరగతి సాధించారు. బాలుర కంటే 5 శాతం ఉత్తీర్ణతతో బాలికలుపై చేయి సాధించారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఫిరంగిపురం మండలం, అమీనాబాద్ జెడ్పీ హైస్కూల్ వందశాతం ఉత్తీర్ణత సాధించింది. అలాగే తాడికొండ మండలం, లాం జెడ్పీ హైస్కూల్, గుంటూరులోని ప్రైవేటు విద్యాసంస్థ సాయిరాం హైస్కూల్లో ఒక్క విద్యార్థి కూడా

గుంటూరు జిల్లా గత ఐదేళ్లలో ఉత్తీర్ణత

(2020, 2021 ఆల్ పాస్)

సంవత్సరం	ఉత్తీర్ణత	స్థానం
2017	94.02	5
2018	95.17	11
2019	95.35	8
2022	68.20	7
2023	77.40	6

ఉత్తీర్ణులు కాలేదు. పది శాతంలోపు ఉత్తీర్ణతను 3 పాఠశాలలు, 25 శాతం లోపు ఉత్తీర్ణత 5 పాఠశాలలు, 50శాతంలోపు ఉత్తీర్ణత 46 స్కూల్స్‌లు, 90శాతంపై ఉత్తీర్ణత 152 స్కూల్స్‌లో నమోదు అయ్యింది. కాగా జిల్లాలో 36 పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. ప్రభుత్వ రంగంలోని ఎపి గురుకులాలు 86.81 శాతం, సోషల్ వెల్ఫేర్ గురుకులాలు 74.37 శాతం, మున్సిపల్ స్కూల్స్ 65.20 శాతం, ఎయిడెడ్ 61.41 శాతం, జెడ్పీ

2లో

గుంటూరు జిల్లా టాపర్లుగా అంకిత, శ్రీనివాసరావు

ఎం అంకిత

పి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు జిల్లాలో కాకుమాను మండలం, వల్లూరుకు చెందిన యం.అంకిత 595 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలిచింది. అంకిత రెడ్డిపాలెం, శ్రీచైతన్య పాఠశాలల్లో చదువుతుంది. అంకిత తండ్రి సాంబిరెడ్డి రైతు. తల్లి గృహిణి. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి గుంటూరు నగరంలోని బొర్రా నాగేశ్వరరావు మున్సిపల్ హైస్కూల్లో చదివిన పొనుగుపాటి.శ్రీనివాసరావు 593 మార్కులతో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీనివాసరావు తండ్రి గోపికృష్ణ పెయింట్ వర్క్ చేస్తారు. తల్లి సునీత. గత సంవత్సరం అదే మున్సిపల్ హైస్కూల్లో పాఠశాలలో చదివిన శ్రీనివాసరావు సోదరి పి.శ్రీలక్ష్మి 587 మార్కులతో సిటీ టాపర్‌గా నిలవటం గమనార్హం.

ఇంక్రిమెంట్లు తగ్గిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు వెనక్కు తీసుకోవాలి

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు రావు డిమాండ్

ప్రజాశక్తి -చిలకలూరిపేట

విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పల్నాడు జిల్లాలో కొద్ది రోజుల క్రితం పర్యటించి అనేక తనిఖీలు చేసి సంతప్తిని వ్యక్తం చేసినా మండల విద్యాశాఖాది కారులకు, ఉపాధ్యా యులకు ఇంక్రిమెంట్‌లను తగ్గిస్తూ డిఇఓ, ఆర్‌జెడి ఆదేశాలు ఇవ్వటం దారుణమైన విషయమని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు విమర్శించారు. స్థానిక పండరిపురంలోని సిఐటియు కార్యాలయంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం తరపున లోపాలను సరిదిద్దు కోవాలన్నారు. ఇంక్రిమెంట్లు తగ్గిస్తూ ఇచ్చిన ఆదేశాలను వెం టనే వెనక్కి తీసుసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 20వేల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇందులో పల్నాడు జిల్లాలో ప్రత్యేకంగా 500 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఆయన అన్నారు. ఇన్ని ఉద్యోగాలు ఖాళీగా ఉంటే విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ డిఎస్సికి సంబంధించి 727 ఉద్యోగాలు మాత్రమే ఖాళీగా ఉన్నాయని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఖాళీగా ఉన్న ఉపా ధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని లక్ష్మణరావు డిమాండ్ చేశారు. 2019లో ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఒక డి.ఎస్.సి. ని కూడా విడుదల చేయలేదన్నారు. ఉద్యోగులు పెన్షనర్లకు హక్కుగా సంక్రమించిన అనేకరకాల ఆర్థి క ప్రయో జనాలను నిర్దేశిత కాలపరి మితి లోపు చెల్లించ డం లేదని, రూ. వేల కోట్ల బ కాయిలు ప్రభుత్వము వద్ద పేరుకు పోయాయని లక్ష్మ ణరావు అన్నారు. ప్రతినెల జీతాలు ఎ ప్పుడు ఇస్తారో తెలియక అగమ్యగోచర పరిస్థితుల్లో ఉద్యోగులున్నారని ఆయన అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, ఒప్పంద ఉద్యోగుల సమస్యల పై ఈనెల 22 నుంచి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సం ఘం ఉద్యమం బాట పట్టిందన్నారు. ఈ సందర్భంగా సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి పోలా భాస్కర్‌నకు ఉ ద్యోగ ప్రతినిధులతో నోటీసులు అందజేశారన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీ కరణ పొరుగు సేవల ఉద్యోగుల జీతాల పెంపు సకాలంలో డిఎ చెల్లించ కపోవడం, అదేమని అడిగితే ఎదురు దాడి చేసి నోటీసులు పంపటం అన్యాయమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉపాధ్యాయులు, సంఘాలపై కక్ష సాధింపు ధోరణి మానుకోవాలన్నారు కార్యక్రమంలో జన విజ్ఞా న వేదిక పల్నా జిల్లా అధ్యక్షులు దార్ల బుచ్చిబాబు, యూటీఎఫ్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు కే శ్రీనివాసు లు రెడి, ఎస్.ఎఫ్.ఐ పట్టణ కార్యదర్శి రమాదేవి పాల్గొన్నారు.

యువకుడి దారుణ హత్య కేసులో

మైనర్ సహా ఆరుగురు నిందితులు అరెస్టు

వివరాలు తెలిపిన డిఎస్‌పి

ప్రజాశక్తి - నరసరావుపేట

ఈ నెల 2న మండలంలోని అల్లూరి వారిపాలెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గుంటూరు జేమ్స్‌ను దారుణంగా కత్తులతో నరాలు కోసి రాడ్లతో కాళ్లు విరగ్గొట్టి హత్య చేసిన కంచిపోగు ప్రభుదాస్‌ను హత్యకు సహకరించిన అతని కుటుంబ సభ్యులను శనివారం గ్రామీణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ వివరాలు వెల్లడించారు. హత్యకు గురైన గుంటూరు జేమ్స్ అదే గ్రామానికి చెందిన కంచపోగు ప్రభుదాస్ భార్యతో వివాహేతర సంబంధం నేపథ్యంలో హత్య జరిగినట్లు పేర్కొన్నారు. పెద్దల సమక్షంలో రాజీ జరిగిప్పటికీ జేమ్స్ ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ప్రభుదాస్ హత్య చేయడానికి నిర్ణయించుకుని కత్తులు ఇనుప, రాడ్డులు, కర్రలు సిద్ధం చేసుకొని 2వ తేదీ సాయంత్రం 8 గంటల సమయంలో జేమ్స్ నరసరావుపేట నుండి ఇంటికి

2లో

మాట్లాడుతున్న వి కృష్ణయ్య

నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలి

- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రంలో, గుంటూరు జిల్లాలో సంభవిస్తున్న వర్షాలకు మొక్కజొన్న, మిర్చి, జొన్న ఆహార పంటలతో పాటు అన్ని పంటలకూ నష్టపరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అన్నారు. సంఘం జిల్లా విస్తృత సమావేశం స్థానిక బ్రాడీపేటలోని సంఘం జిల్లా కార్యాలయంలో జొన్న శివశంకర్ అధ్యక్షతన నిర్వహించారు. కృష్ణయ్య మాట్లాడుతూ ధరల స్థిరీకరణ నిధి కేటాయించి, వాటిలో పంటలు కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. పసుపు పండించిన రైతులు లక్షలు ఖర్చు పెడితే, వేలు మాత్రమే రైతులకు దక్కుతున్నాయన్నారు. క్వింటా పసుపునకు రూ.10వేలు మద్దతు ధర ఉంటేనే రైతులకు గిట్టుబాటు అవుతుందన్నారు. అలాగే రాష్ట్రప్రభుత్వం యంత్ర పరికరాలకు కేటాయించిన నిధులు సక్రమంగా రైతులకు అందట్లేదని విమర్శించారు. కేంద్రం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా గత నెలలో భారీ ఎత్తున ఢిల్లీలో ఆందోళన చేయటం జరిగిందని, మహారాష్ట్రలో రైతుల పాదయాత్రతో ప్రభుత్వం మెడలు వంచి రైతులు వారి సమస్యలు పరిష్కరించుకున్నారని తెలిపారు. ఇదే పద్ధతిలో రాష్ట్రంలోనూ రైతులు ఐక్యమై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాజధాని రైతులకు న్యాయం చేయకపోగా మూడు రాజధానుల పేరుతో భూములు ఇచ్చిన రైతులకు నష్టం కలిగించే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. సహకార రంగాలను కేంద్రం తన పరిధిలోకి తీసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందని విమర్శించారు. పాడి -పంట రెండు సమపాళ్లలో కొనసాగితేనే గ్రామీణాభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఇక్కడి పాడి పరిశ్రమను దెబ్బతీసే విధంగా గుజరాత్‌కు చెందిన అమూల్‌డైరీని తెచ్చి, లాభాలు తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. రాష్ట్రంలో మూసివేసిన సహకార డైరీ ఆస్తులను అమూల్

2లో

మలబార్ ఆభరణాల ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ గుంటూరు షోరూంలో ఆభరణాల ప్రదర్శన గురువారం ప్రారంభం అయింది.ఈనెల 14 వరకు ప్రదర్శన జరుగుతుందని స్టోర్ హెడ్ నదీర్, మార్కెటింగ్ మేనేజర్ గోపి కిరణ్ లు తెలిపారు. ఈ ప్రదర్శనలో బంగారం, వజ్రావరణాలు మరియు జాతి రత్నాలను ప్రదర్శన ఉంటుందన్నారు.ఈ ప్రదర్శనను ప్రముఖ సోషల్ మీడియా మోడల్స్ జోష్ణ, కీర్తి, భాను, షర్మి, శ్రీలత, శ్రీకన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపి కిరణ్ మాట్లాడుతూ పాత బంగారం మార్పిడి తరుగు ఉండదన్నారు. పాత బంగారం ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ ,బంగారం మార్పిడి పై సున్నా తగ్గింపు ,నూరు శాతం బిఐఎస్ హాల్ మార్కుతో ధ్రువీకరించబడిన స్వచ్ఛమైన అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభరణాలు అందిస్తున్నట్టు తెలిపారు. సంస్థకు వస్తున్న వార్షిక ఆదాయంలో సామాజిక సంస్థాగత బాధ్యత రూపంలో ఆరోగ్యం ఉచిత విద్య నిరుపేదలకు గహ నిర్మాణం మహిళా సాధికారికత ఇంకా పర్యావరణ పరిరక్షణ విభాగాలలో తమ వంతు సహాయం అందిస్తుందని తెలిపారు...

నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

అప్పుచెప్పే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు.గత ప్రభుత్వం వలన మూతబడిన సహకార డైరీ తెరిచి, బడ్జెట్ కేటాయించి 64 యాక్ట్‌లో ప్రజాస్వామ్య పద్ధతిలో డైరీలు నడపాలన్నారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విధంగా లీటర్‌కు రూ.4లు అన్ని డైరీలలో రైతులకు అందేలా చూడాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి, కనగాల పూర్ణచంద్రరావు, వి.సాంబశివరావు, వై.ప్రేమేశ్వరరావు, కె.కోటేశ్వరరావు, పి.శేషగిరిరావు, ఇమ్మడి రామారావు తదితరులు పాల్గొన్నారు.

34 కొనుగోలు కేంద్రాలు

మొక్కజొన్నకు తేమ శాతం అడ్డంకి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొక్కజొన్న కొనుగోలుకు శనివారం నుంచి 34 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆర్‌బికేలలో నమోదు చేసుకున్న రైతులు మొక్కజొన్న విక్రయానికి ఆర్‌బికేల్లో మళ్లీ కొనుగోలు దరఖాస్తు చేయాలని అధికారులు సూచించారు. 14 శాతం కన్నా తక్కువ తేమ శాతం ఉంటేనే కొనుగోలు చేస్తామని అధికారులు తెలిపారు.తేమ శాతం ఎక్కువగాఉంటే ఆరబెట్టుకురావాలని నిబంధనల విధించారు.14 శాతం కన్నా తక్కువ తేమ ఉంటేనే ఆర్‌బికేల ద్వారా కొనుగోలు చేస్తామని అధికారులు తెలిపారు.మొక్కజొన్న క్వింటాలు కనిష్ట మద్ధతు ధర రూ. 1962 గా నిర్ధారించారు. ఆర్‌బికేల్లో విక్రయాలకు ఎంతో సమయం పడుతుందని ఈ లోగా తాము కోసిన మొక్కజొన్నను ఎక్కడ దాచాలో తెలియడంలేదని రైతులు వాపోతున్నారు. పొలం నుంచి నేరుగా కొనుగోలు కేంద్రాలకు వెళ్లే అవకాశం లేకపోవడం వల్ల పొలంలో కొనుగోలు చేసే వ్యాపారులను రైతులు ఆశ్రయిస్తున్నారు. దీంతో క్వింటాలు రూ.1300 నుంచి రూ.1400 మధ్యనే వ్యాపారులుకొనుగోలు చేస్తున్నారు.

నానుతున్న పంటలు

(మొదటిపేజీ తరువాయి)

కల్లాల్లో పట్టాలు కప్పినా భారీ వర్షం కురిసి నీరు నిలిచి పట్టాలలోంచి మిరప,మొక్కజొన్న తడిసిపోయింది. పట్టాలు తీసే సమయంలో కూడావర్షం నీరు ఉత్పత్తులపైపడి నాణ్యత దెబ్బతింటున్నారు. పంట కోసిన తరువాత మొక్కజొన్న కండెలు కిందపడేసినా నష్టపరిహారం రాదని అధికారులు చెబుతున్నారు.దీంతో రైతులుతీవ్ర నిరాశకు గురవుతున్నారు. పొలంలో నూర్పిడిచేసిన ధాన్యం, కోసిన మొక్కజొన్నను ఇళ్లకు తెచ్చుకోలేక, ఆర్‌బికేల్లో విక్రయించలేక రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. మొక్కజొన్న తడిసి మొలకలు వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. మొత్తం విస్తీర్ణంలో 33 శాతం మునిగితేనే నష్ట పరిహారం వస్తుందని అధికారులు చెబుతున్నారు.

ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న మోడీని గద్దె దించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు

ప్రజాశక్తి-తాడేపల్లి

దేశంలో ప్రజల మధ్య చీలికలు తెచ్చి చిచ్చు పెడుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని గద్దె దించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. మేడే వారోత్సవాల్లో భాగంగా తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్‌నగర్ సెంటర్‌లో ఆటపాట మాట కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రజా నాట్యమండలి రాష్ట్ర కళాకారుల బృందం కేంద్రం, రాష్ట్రంలో జరుగుతున్న పాలకుల తీరుపై, ఎర్రజెండా విశిష్టతను తెలియజెప్పే గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో బాబూరావు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలు, ఇబ్బందుల పడుతున్న ప్రజల సమస్యలపై తప్పుదారి పట్టించడంలో బిజెపి, వైసిపి, టిడిపి మూడూ మూడేనని విమర్శించారు. ప్రశ్నిస్తానన్న పవన్ కల్యాణ్ బిజెపి రోడ్ మ్యాప్ కోసం ఎదురు చూడటమేమిటని ఎద్దేవా చేశారు. వంట గ్యాస్ రూ.400 నుంచి రూ.1200, పెట్రోల్ రూ.60 నుంచి రూ.120, ఇంటి పన్నులు, చెత్తపన్నులు, కరెంటు ఛార్జీలు పెరిగినా పాలక పార్టీలు మాట్లాడటం లేదని ఎద్దేవా చేశారు. విద్యుత్ సర్ ఛార్జీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వంనెలనెలా దొంగచాటుగా భారాలు మోపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పిన మోడీ హామీ ఏమైందని ప్రశ్నించారు. నల్లడబ్బు వెలికితీసి జన్‌ధన్ ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తానని చెప్పిన మోడీ మాట ఏమైందని ప్రశ్నించారు. పాలనలో మోడీ ఘోరంగా

మాట్లాడుతున్న సిహెచ్ బాబురావు

విఫలమయ్యారని విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో అసలు రాష్ట్రానికి రాజధానే లేకుండా చేసిన పాపం వైసిపిదేనని మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వం తాత్కాలిక రాజధాని భ్రమలో ముంచిందన్నారు. కార్పొరేట్లకు దోచిపెడుతున్నా వైసిపి నోరుమెదపడంలేదన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ స్థానిక సంస్థలకు నిధులు లేవని, ఎన్నికలు సక్రమంగా నిర్వహించడంలేదని అన్నా రు. ఇంటిపన్నులు, చెత్త పన్నుల పేరుతో ప్రజలపై భారాలు మోపుతున్నారని మండిపడ్డారు. తలలో నాలుకలా ఉంటున్న కమ్యూనిస్టులతో ప్రజలు కలిసి పని చేయాలని కోరారు. ఈ సభలో తాడేపల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, పట్టణ నాయకులు వేముల దుర్గారావు, కొట్టె కరుణాకరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వాలి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

అకాల వర్షాలకు పంటలు కోల్పోయి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ అధికారులచే అంచనాలు వేసి పంటలు నష్ట పరిహారం రైతు ల కు అందజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. పెదనందిపాడు విశ్రాంత ఉద్యోగుల భవనంలో శనివారం నాయకులు జంపని రామారావు అధ్యక్షతన మండల సమావేశంలో మాట్లాడారు. అకాల వర్షాల వల్ల మండలంలో మిర్చి , మొక్కజొన్న, శనగ, పొగాకు పంటలకు తీవ్ర నష్టం జరిగిందని కళ్ళాలలోనే మిర్చి మొక్కజొన్న తడిసిపోయి రంగు మారి తాలుగాయలుగా మారిపోయాయని చెప్పారు. ప్రభుత్వం స్పందించి మార్కెట్ రేటుకు కొనుగోలు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి పంట నష్ట పరిహారం అంచనావేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్

సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

బాబు మాట్లాడుతూ ఈ నెల 14 వ తేదీ ఉదయం 9 గం.లకు పాలపర్రులో పాత బాపట్ల తాలూకా మృతవీరుల స్మారక సభ జరుగుతుందని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మద్దన వెంకటేశ్వర్లు, కాపు వెంకట సుబ్బారావు, విజయలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాలికలదే పైచేయి

(మొదటిపేజీ తరువాయి)

59.02 శాతం, ప్రభుత్వ స్కూల్స్ 52.71 శాతం, గిరిజన గురులాలు 41.82 శాతం ఉత్తీర్ణత సాధించాయి. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 2వ తేదీ నుండి 10వ తేదీ వరకూ నిర్వహిస్తారు. ఈనెల 7వ తేదీ నుండి 17వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

మండలాల వారీగా ఉత్తీర్ణత ..		మేడికొండూరు	71.90
గుంటూరు	84.08	తాడేపల్లి	70.16
పెదనందిపాడు	80.89	పెదకాకాని	68.74
ఫిరంగిపురం	78.40	ప్రత్తిపాడు	68.54
వట్టిచెరుకూరు	77.86	కాకుమాను	68.37
పొన్నూరు	77.30	తాడికొండ	67.14
తెనాలి	77.15	దుగ్గిరాల	64.96
కొల్లిపర	74.36	తుళ్లూరు	58.45
మంగళగిరి	73.89	చేబ్రోలు	54.76

ప్రజాశక్తి - నరసరావుపేట : పది ఫలితాల్లో పల్నాడు విద్యార్థులు 69.47 శాతం ఉత్తీర్ణత సాధించారని పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలో 24,174 మంది పరీక్షలకు హాజరు కాగా 16,973 మంది ఉత్తీర్ణత సాదించారన్నారు. 12,443 మంది బాలురకు గాను 8,141 మంది, 11,731 మంది బాలికలు పరీక్షలు రాయగా 8,652 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మొత్తం 12,916 మంది విద్యార్థులు ప్రథమ,2748 ద్వితీయ, 1129 మంది సాధారణ శ్రేణిలో పాసయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో 10 వ తరగతి ఎంతో కీలకమని 10 తరగతిలోనే విద్యార్థులు తమ సత్తా తెలుసుకొని జీవితంలో లక్ష్యం నిర్దేశించుకోవడం జరుగుతుందని పకడ్బందీగా ఎస్.ఎస్.సి పరీక్షలు మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా నిర్వహించాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్.ఎస్.సి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించామన్నారు.

మైనర్ సహా ఆరుగురు నిందితులు అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

వెళుతుండగా లింగంగుంట్ల వద్ద అడ్డుకొని అదే ఆటోలో ఆ చుట్టుపక్కల ప్రాంతాలలో అర్ధరాత్రి 12 గంటల వరకు చిత్ర హింసలకు గురి చేస్తూ తీవ్ర గాయాలపాలై అపస్మారక స్థితిలోకి వెళ్లిన జేమ్స్‌ను ఇక్కుర్రు అన్నవరం గ్రామాల మధ్య వదిలి వెళ్లారని తెలిపారు. సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా జేమ్స్ ఉన్న ప్రాంతాన్ని గుర్తించిన పోలీసులు తెల్లవారు జామున 1 గంట ప్రాంతంలో ఏరియా ఆస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం గుంటూరు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడన్నారు. హత్యకు కంచిపోగు ప్రభుదాస్ కు సహకరించిన అతని సోదరుడు సాగర్, మహేష్, సమీప బంధువులు రాపూరి ఏసుదాసు, రాపూరి మరియ బాబు, మైనర్ బాలుడు రాపూరి మధ లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. నిందితులను చాకచక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ చూపిన రూరల్ సి.ఐ భక్తవత్సల రెడ్డిని ఎస్ ఐ హాజరత్తయ్య లను డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

టెన్త్ ఫలితాల్లో మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి సత్తా

- పాఠశాల విద్య ఆర్‌జెడి, అధికారులు అభినందన

ప్రజాశక్తి-గుంటూరు : పదో తరగతి ఫలితాల్లో గుంటూరు నగరంలోని బొర్రా నాగేశ్వరరావు మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి పి.శ్రీనివాసరావు సత్తా చాటాడు. 593 టాప్ మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా శనివారం పదో తరగతి ఫలితాలపై స్థానిక ఎంఇఒ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పాఠశాల విద్య ఆర్‌జెడి వి.ఎస్.సుబ్బారావు, ఉప

విద్యార్థిని సన్మానిస్తున్న ఆర్‌జెడి, ఇతర అధికారులు

విద్యాశాఖ అధికారి కె.సుధాకర్‌రెడ్డి, గుంటూరు ఎంఇఒ ఎస్.ఎం.ఖుద్దూస్, ఉర్దూ డిఐ ఖాసిం అభినందించారు. విద్యార్థికి పూలబొకే, శాలువాతో సన్మానించి, రూ.10వేలు నగదు పురస్కారం అందచేశారు. ఈ సందర్భంగా ఆర్‌జెడి మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి టాప్ మార్కులు సాధించటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సదరు పాఠశాల హెచ్‌ఎం జిలానీభాషాను ప్రత్యేకంగా సన్మానించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన హెచ్‌ఎంలను సన్మానించారు. జిల్లా రాష్ట్రంలో 6వ స్థానంలో నిలవటంపై ఆర్‌జెడి జిల్లా అధికారులకు అభినందనలు తెలిపారు.

6వ తేదీ వచ్చినా పెన్షన్ జమ కాలేదు

- పెన్షనర్స్ సంఘాల ఆవేదన

ప్రజాశక్తి-గుంటూరు

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు 6వ తేదీ వచ్చినా ఇంత వరకూ పెన్షన్ అందలేదు. ప్రతి నెలా క్రమంగా తప్పకుండా ఒకటో తేదీన పెన్షన్ చెల్లించాలని కోరుతున్నా ప్రభుత్వం తాత్సారం చేయటం తగదని పలు పెన్షనర్స్ సంఘాలు మండిపడుతున్నాయి. తక్షణమే పెన్షన్ చెల్లించాలని పలు సంఘాల నాయకులు వేర్వేరు ప్రకటనల్లో కోరారు.

ప్రతి నెలా పెన్షన్ కోసం ఎదురు చూపులు తప్పట్లేదని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వెంకటేశ్వర్లు, జి.ప్రభుదాసు కోరారు. రాష్ట్రంలో సుమారు 3.60 లక్షల మంది పెన్షనర్లు, వారిలో 1.25 లక్షల మంది ఫ్యామిలీ పెన్షనర్లు ఉన్నారని, వీరిలో 90శాతం మంది వయోభారం, అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిపారు. సకాలంలో పెన్షన్ రాక మందులు కొనుక్కుకోవటానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. తక్షణమే పెన్షన్ విడుదల చేయాలని కోరారు.

స్థానిక నగరంపాలెంలోని ఎపిజిఇఎ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా పెన్షనర్ల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మత్తయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని, తక్షణమే పెన్షన్ చెల్లించాలని కోరారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు హనుమంతరావు, ఉపాధ్యక్షులు ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ ఎస్.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

6వ తేదీ వచ్చినా ఇంత వరకూ పెన్షన్ జమ కాకపోతే ఎలా బ్రతకాలని ఎపి రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆలిండియా రాష్ట్ర పెన్షనర్ల సమాఖ్య కార్యదర్శి పి.నాగరాజు ప్రశ్నించారు. 30 ఏళ్లకుపైగా ప్రభుత్వ రంగంలో సేవలు అందించిన ఉద్యోగులు అనారోగ్యం, ఇంటి అద్దెలు, నిత్యావసరాలు, మందులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. మరోవైపు పెన్షనర్లు ఈకెవైసి చేయించుకోవాలని తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారన్నారు. పెన్షన్ తక్షణమే విడుదల చేయాలని, ఈకెవైసికి ఈనెలాఖరు వరకూ గడువు పెంచాలని కోరారు.

కాలయాపన చేస్తే బ్లాక్‌లిస్ట్‌లో పెడతాం

కాంట్రాక్టర్లకు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి హెచ్చరిక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టెండర్లు వేసి పనులు ప్రారంభించకుండా కాలయాపన చేసే కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి హెచ్చరించారు.కార్పొరేటర్లు, కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్లు పూర్తి సమన్వయంతో ప్రగతికి కట్టుబడి పని చేయాలని ఆయన ఆదేశించారు. నగరపాలకసంస్థ పరిధిలోని 18, 20, 22, 23, 32, 34, 35, 36 డివిజన్ల సమీక్షా సమావేశం బందావన్‌గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. ఎమ్మెల్యే మద్దాళి గిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయా డివిజన్ల పరిధిలో జరుగుతున్న పనుల తీరుతెన్నులపై గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్సీ ఏసురత్నం, కార్పొరేటర్లు, కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్లు, పార్టీ కన్వీనర్లతో కలిసి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి విస్తతంగా సమీక్షించారు. ఇంకా చేపట్టవలసిన పనుల గురించి సమగ్రంగా చరించారు. మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ

గుంటూరులో 200 కోట్ల రూపాయల మేర ప్రగతి పనులు జరుగుతున్నట్లు చెప్పారు. ఒక్కొక్క డివిజన్‌లో 4 కోట్ల రూపాయల విలువైన అభివద్ధి పనులు వివిధ దశలలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. శాసనసభ్యులు మద్దాళి గిరి మాట్లాడుతూ, తన నియోజకవర్గంలోని ఏ డివిజన్‌లో కూడా ప్రగతి పనులు పెండింగ్‌లో ఉండడానికి వీల్లేదని స్పష్టం చేశారు. పని చేయగల కెపాసిటీ ఉంటేనే టెండర్లు వేయాలని కాంట్రాక్టర్లకు హితవు పలికారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ పనుల్లో అలసత్వం తగదన్నారు. జాప్యం చేస్తే ఎదో కారణంతో మొత్తం పని నిలిచిపోయే ప్రమాదం ఉందని అన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకష్ణ(ఆచారి), నిమ్మల వెంకటరమణ, బూసి రాజలత, సాధు రాజేష్, గేదెల రమేష్, పార్టీ నగర నేత బందా రవీంద్రనాద్, డివిజన్ ఇన్‌చార్జ్‌లు కంతేటి శ్యామ్, ఖాజా, టీఎల్‌వీ వీరాంజనేయులు, హరిప్రసాద్, కార్పొరేషన్ ఈఈ సుందరరామిరెడ్డి, డీఈఈలు రమేష్, రఫీక్, ఏఈ రాంబాబు, ఏపీసీపీడీసీఎల్ ఈఈ శ్రీనివాసబాబు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేతల సవాల్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో అవినీతి,అక్రమాలు చోటుచేసుకుంటు న్నాయని వీటిపై బహిరంగ చర్చకు సిద్ధమని టిడిపి నాయకులు నశీర్ అహ్మద్, కోవెలమూడి రవీంద్ర సవాల్ విసిరారు. శనివారం స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే ముస్తాఫా, మేయర్ మనోహర్ నాయుడు బహిరంగ చర్చకు వచ్చే దమ్ముందా అని ప్రశ్నించారు. గాంధీ పార్క్ పనులలో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ కార్పొరేటర్లు మునిసిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినమాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మేయర్ పదవికి నేరుగా ప్రజల నుంచి గెలిస్తే ఆయనకు కార్పొరేటర్లు కష్టం తెలిసేదన్నారు. ఎమ్మెల్యే ముస్తఫా, మేయర్ మనోహర్ మధ్య రాజకీయ విబేధాలు ప్రజా సమస్యలపై రుద్దడం దారుణం అన్నారు. ఎమ్మెల్యే ముస్తఫా రోడ్ల అభివద్ధికి బంధువులపేర కాంట్రాక్టులు తీసుకుని ఇంత వరకు పూర్తి చేయలేకపోయారని అన్నారు.

పులి జాడ కనుగొనేందుకు సిసి కెమెరాలు

ప్రజాశక్తి-మాచర్ల

దుర్గి మండలం గజాపురం ప్రాంతంలో కనిపించి అదృశ్యమైన పులి జాడను కనుగొనేందుకు అటవీ ప్రాంతంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు డిఎఫ్ఓ రామచంద్రారావు అన్నారు. స్థానిక అటవీశాఖ కార్యాలయంలో శనివారం ఉదయం ఆయన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. మాచర్ల, వినుకోండ రేంజి, శిరిగిరిపాడు వన్యప్రాణుల సంరక్షణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. డిఎఫ్ఓ రామచంద్రారావు మాట్లాడుతూ శ్రీశైలం అభయారణ్యంలో ఉండవలసిన పులులు ఆ ప్రదేశం వీడి ప్రజలు నివశించే ప్రాంతాలకు రావటం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. పులుల సంరక్షణ తో పాటు ప్రజలకు ఎటువంటి హని జరగకుండా అటవీశాఖ అధికారులు అప్రమత్తతో గ్రామాలలో ప్రజలను చైతన్యపర్చేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించినట్లు తెలిపారు. ప్రజలు భయపడవలసిన పని లేదన్నారు. షుమారు 10రోజుల క్రితం కనిపించిన పులులు ఆ ప్రాంతంలో తిరుగుతున్నట్లు ఆనవాళ్ళు లేవన్నారు. సదరు పులులు అదే ప్రాంతంలో ఉన్నయా, తిరిగి అభయారణ్యానికి వెళ్ళాయా అనే వివరాలు తెలుసుకునేందుకు నిఘా కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిఘా కెమెరాల ఏర్పాటుకు ఆత్మకూరు డివిజన్ నుండి నిపుణులను పిలిపించినట్లు తెలిపారు. సమావేశంలో స్థానిక రేంజి అధికారి మహబూబ్, వినుకోండ రేంజి అధికారి సయ్యద్ ఉస్సేన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెనాలి డిఎస్పీగా జనార్ధనరావు

ప్రజాశక్తి-తెనాలి:

తెనాలి డిఎస్పీగా బి.జనార్ధనరావును అధికారులు నియమించారు. పోలీసు అధికారుల బదిలీలు, పోస్టింగులపై శనివారం డిజిపి విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం డిఎస్పీగా జనార్ధనరావు రానున్నారు. ఆయన విజయవాడ వెస్ట్ ఏసిపిగా ఇప్పటి వరకూ పనిచేశారు. ఇప్పటి వరకూ ఇక్కడ డిఎస్పీగా పనిచేసిన కె.స్రవంతి రాయ్ నాలుగు రోజుల క్రితం జరిగిన బదిలీల్లో పోలీస్ కమిషనరేట్‌కు రిపోర్ట్ చేయగా, తాజాగా ఆమెను ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ సిసిఎస్ డిఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు .

మ్యాజిక్‌తో పిల్లల ఆలోచనా శక్తి పరిధి పెరుగుతుంది

ప్రజాశక్తి-తాడేపల్లి

మ్యాజిక్ నేర్చుకోవడం ద్వారా పిల్లల ఆలోచనా శక్తి పరిధి పెరుగుతుందని రాష్ట్ర బాలోత్సవాల రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ అన్నారు. అరవింద హైస్కూల్లో జరుగుతున్న మ్యాజిక్ నేర్చుకుందాం శిక్షణా శిబిరాన్ని రెండో రోజు ఆయన ప్రారంభించి మాట్లాడారు. పిల్లలు ఎంతో నేర్చుకోవాల్సి ఉందని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా సెలవులను సద్వినియోగం చేసుకుని బాగా రాణించాలని ఆకాంక్షించారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం మ్యాజిక్ నేర్చుకుందాం రండి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారుర. విద్యార్థులకు ఆత్మవిశ్వాసంతో పాటు ప్రశ్నించేతత్వం అలవడుతుందని చెప్పారు. ప్రపంచ ప్రఖ్యాత గాంచిన ఇంద్రజాలకులు క్రాంతికార్ వివిధ రకాల మ్యాజిక్‌ను చేసి చూపించి పిల్లలను ఆశ్చర్యపరిచారు. మూడు రంగు కాగితాల నడుమ వంద రూపాయల నోటు పెట్టి అందరి సమక్షంలోనే మరలా ఆ కాగితాల మడత విప్పితే అందులలో 20 రూపాయలు కనిపించడం చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఈ శిబిరంలో విశ్రాంత

ఎంపిడిఒ కె.ఆదినారాయణ, మ్యాజిషియన్ గాజుల పిచ్చయ్య, బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, నిర్వాహకులు బిట్రా రామారావు పాల్గొన్నారు.

8 నుండి వేసవి శిక్షణా శిబిరాలు

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలో సంతగుడిపాడు, రొంపిచర్ల శాఖా గ్రంథాలయాలలో ఈ నెల 8 నుండి వచ్చే నెల 11 వరకు వేసవి శిక్షణా శిబిరములు నిర్వహించనున్నట్లు ఆయా శాఖా గ్రంథాలయాల అధికారులు కె.వెంకట్రావు,సుబ్బారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వేసవి శిక్షణా శిబిరములు నిర్వహించబడతాయని

మహిళ ఆత్మహత్యా యత్నం

ప్రజాశక్తి-తాడేపల్లి

కట్టుకున్న భర్తతో పాటు కన్న కొడుకు కూడా వేధించడంతో ఓ మహిళ కృష్ణానదిలోకి దూకి శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీనికి సంబంధించి తాడేపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పల్నాడు జిల్లా గుత్తికొండ గ్రామానికి చెందిన దేవెళ్ల వెంకటరమణను భర్త వెంకటేశ్వర్లు గత కొంతకాలంగా అనుమానంతో వేధిస్తున్నాడు. భర్తతో పాటు కొడుకు కూడా వేధించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె శనివారం కృష్ణానదిలోకి దూకింది. భయంతో బ్యారేజీ గేట్లు పట్టుకుని పెద్దగా కేకలు వేయడంతో అక్కడే ఉన్న ఉన్న టూరిజం శాఖకు చెందిన స్వామి, పల్లెకారు యువకుడు నాగబాబు పడవ ద్వారా నదిలోకి వెళ్లి ఆమెను రక్షించారు. అవుట్ పోస్టు హెడ్‌కానిస్టేబుల్ బి.నాగేశ్వరరావు ఆమెను సిఐ శేషగిరిరావు ముందు హాజరుపరిచారు. బాధితురాలి భర్త, కొడుకు సమాచారం అందించి కౌన్సిలింగ్ ఇచ్చి వారి వెంట పంపించారు.

నల్లమడవాగులో పడి మృతి

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

గుంటూరు మిర్చి యార్డు సమీపంలో నివాసం ఉన్న ముగ్గురు వ్యక్తులు తరచూ అప్పుడప్పుడు గుంటూరు నుండి పెదనందిపాడు వచ్చి నల్లమడ వంతెన సమీపంలో వాగులో చేపలు పడుతుంటారు శనివారం నాడు ఈశ్వర్ బస్సులో సుబ్బారావు వెంకటేష్ ద్విచక్ర వాహనంపై పెదనందిపాడు వచ్చి ముగ్గురు కలుసుకున్నారు వాగులు చేపలు పట్టే క్రమంలో ఈశ్వర్ (40) వాగులో గల్లంతయ్యాడు. మిగిలిన ఇద్దరూ వెతికినప్పటికీ కనబడలేదు. ఈశ్వర్ అన్న శ్రీనివాసరావు పెదనందిపాడు పోలీస్‌స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెదనందిపాడు ఎస్ఐ షేక్ అబ్దుల్ రెహమాన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈశ్వర్ మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

సాధారణ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-పెదకూరపాడు: మండలాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులందరూ కలిసి రావాలని పెదకూరపాడు ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య అన్నారు. శనివారం స్థానిక ఎండిఒ కార్యాలయంలో మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో మండల అభివృద్ధిపై రాబోయే రోజుల్లో చేయాల్సిన పనులపై చర్చించారు.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో...

ఐ.పి నెం. 2/2021.

పాలడగు ఆంజనేయులు. ...పిటిషనర్

AND

పాలడగు సత్యనారాయణ & వగైరాలు....రెస్పాండెంట్స్

To,

R3)పాలడుగు అశోక్ S/o సత్యనారాయణ,
D.No: 02-136/1, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ప్రక్కన, మెయిన్ బజార్, శావల్యాపురం గ్రామం, శావల్యాపురం మండలం.

పై నెం. I.P దావాలో మీకు ఎన్నిసార్లు I.P నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపర్ నోటీసు ద్వారా పై కోర్టు వారి ఎదుట ది. 12-05-2023 న ఉదయం 10:30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో

వాయిదా ది.12-05-2023.

శ్రీ ఎ.అజయ్ బాబు,
పిటీషనర్ తరపు న్యాయవాది,
వినుకొండ. పల్నాడు జిల్లా.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో...

ఐ.పి నెం. 3/2017.

రంగాని కొండారెడ్డి. ...పిటిషనర్

AND

పిన్న రాజారెడ్డి & వగైరాలు. ...రెస్పాండెంట్స్

To,

R15) గంజనబోయిన పావని
w/o నాగేశ్వరరావు (late).
R16) గంజనబోయిన సాయి
S/o నాగేశ్వరరావు (late).
R17) గంజనబోయిన అమ్ములు
D/o నాగేశ్వరరావు (late).

R16, R17, మైనర్లు Rep/నాచురల్ మదర్ R15, గంజనబోయిన పావని. సుందరరెడ్డి హాస్పిటల్ దగ్గర,చిలకలూరిపేట.

పై నెం. I.P దావాలో మీకు ఎన్నిసార్లు I.P నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపర్ నోటీసు ద్వారా పై కోర్టు వారి ఎదుట ది. 10-05-2023 న ఉదయం 10:30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో

వాయిదా ది.10-05-2023.

శ్రీ త్రిపురం రామకృష్ణ,
పిటీషనర్ తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.

కోర్టు నోటీసు

మహారాజశ్రీ 13వ జిల్లా కోర్టు, నరసరావుపేట

I.A.1278/2014 IN A.S. 10/2003

పాపాబత్తుని పీటర్ పాల్ మరియు ఇతురులు
....వాది/పిటీషనర్

Vs

భీమెళ్ళ పీటర్ అంబ్రోస్ (లేటు) మరియు ఇతరులు
....ప్రతివాదులు/రెస్పాండెంట్స్

To: R5

భీమెళ్ళ అనిత D/o (లేటు) పీటర్ అంబ్రోస్,
వయస్సు 30సం॥లు, డోర్ నెం. 14-61-3/4,
శ్రీకృష్ణ గుడి దగ్గర, మారిస్‌పేట, తెనాలి.

పై నెంబరు అప్పీలు దావాను పునరుద్ధరించుటకు గాను దాఖలు చేసిన పిటీషన్‌పై అయిన ఆలస్యము అనుమతించుటకు మీ నోటీసు కొరకు కోర్టు వారు ది. 20-06-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. మీకు కోర్టు ద్వారా పంపిన నోటీసులు ముట్టనందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, మీరు పైన పేర్కొనబడిన తేది. 20-6-2023న ఉ॥గం॥10-30ని॥లకు మీరు స్వయంగా గానీ లేదా అడ్వకేట్ ద్వారా గానీ సదరు పిటీషన్‌లో ఏమైనా అభ్యంతరములు ఉన్నచో కోర్టు వారికి తెలుపవలసినదిగా తెలియజేయడమైనది. పైన ఉదహరించిన తేదీ మరియు సమయంలోగా మీరు కోర్టు వారి ముందు హాజరు కాని యెడల మీ పరోక్షములో కోర్టు వారు చట్టప్రకారము తదుపరి చర్యలు తీసుకొనబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

శ్రీకోర్టు వారి అనుమతితో

వాయిదా తేది. 20-06-2023

ఇట్లు
పి.రాజేంద్రప్రసాద్,
వాది తరుపు అడ్వకేట్.
నరసరావుపేట.
సెల్.9848366343

కోర్టు నోటీసు

మహారాజశ్రీ 13వ జిల్లా కోర్టు, నరసరావుపేట

I.A.1279/2014 IN A.S. 10/2003

పాపాబత్తుని పీటర్ పాల్ మరియు ఇతురులు
....వాది/పిటీషనర్

Vs

భీమెళ్ళ పీటర్ అంబ్రోస్ (లేటు) మరియు ఇతరులు
....ప్రతివాదులు/రెస్పాండెంట్స్

To: R5

భీమెళ్ళ అనిత D/o (లేటు) పీటర్ అంబ్రోస్,
వయస్సు 30సం॥లు, డోర్ నెం. 14-61-3/4,
శ్రీకృష్ణ గుడి దగ్గర, మారిస్‌పేట, తెనాలి.

పై నెంబరు అప్పీలు దావాను పునరుద్ధరించుటకు గాను దాఖలు చేసిన పిటీషన్‌ను అనుమతించుటకు మీ నోటీసు కొరకు కోర్టు వారు ది. 20-06-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. మీకు కోర్టు ద్వారా పంపిన నోటీసులు ముట్టనందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, మీరు పైన పేర్కొనబడిన తేది. 20-6-2023న ఉ॥గం॥ 10-30ని॥లకు మీరు స్వయంగా గానీ లేదా అడ్వకేట్ ద్వారా గానీ సదరు పిటీషన్‌లో ఏమైనా అభ్యంతరములు ఉన్నచో కోర్టు వారికి తెలుప వలసినదిగా తెలియజేయడమైనది. పైన ఉదహరించిన తేదీ మరియు సమయంలోగా మీరు కోర్టు వారి ముందు హాజరు కాని యెడల మీ పరోక్షములో కోర్టు వారు చట్టప్రకారము తదుపరి చర్యలు తీసుకొన బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

శ్రీకోర్టు వారి అనుమతితో

వాయిదా తేది. 20-06-2023

ఇట్లు
పి.రాజేంద్రప్రసాద్,
వాది తరుపు అడ్వకేట్.
నరసరావుపేట.
సెల్.9848366343

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో...

ఐ.పి నెం. 26/2023.

కురిచేటి శ్రీనివాసరావు. ...పిటిషనర్

AND

1) చైతన్య ఫుట్వేర్ Rep/Its ప్రోప్రయిటర్ చుక్కపల్లి విజయ్ కుమార్.
2) విన్ హిల్స్ Rep/Its ప్రోప్రయిటర్ M.G BABU
3) స్టైలిష్ చప్పల్స్ Rep/Its ప్రోప్రయిటర్ శివరాం.
4) శ్రీ సోమనాథ ఫుట్వేర్ Rep/Its ప్రోప్రయిటర్.
5) జై ఓంకార్ ఫుట్వేర్ Rep/Its ప్రోప్రయిటర్, కళ్యాణ్ చక్రవర్తి.
6) పెద్ది శెట్టి సామ్రాజ్యం.
7) మానం సురేష్. 8) మేదరమెట్ల ఆంజనేయులు.
9) పాదర్తి చెంచు బాల సుబ్రహ్మణ్యం
10) నాగెండ్ల వెంకటేశ్వర్లు.
11) వడ్లమూడి హనుమంతరావు.
12) దేవిశెట్టి బాల బాబు.
13) కినర కాపిటల్ యల్లమంద.
14) ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ Rep/Its బ్రాంచ్ మేనేజర్, నరసరావుపేట. ...రెస్పాండెంట్స్

పై నెంబర్ ఐ.పి దావాలో పిటిషనర్ ఇందలి రెస్పాండెంట్లకు ఇవ్వవలసిన బాకీ డబ్బులు ఇవ్వలేని పరిస్థితులలో ఉండి సదరు పిటీషనర్ తనను ఇన్సాల్వెంట్ గా డిక్లేర్ చేయమని కోరుతూ పై నెం. ఐ.పి పిటిషన్ దాఖలు చేసియున్నాడు. కావున ఇందలి రెస్పాండెంట్లు కాకుండా ఇంకనూ ఇతరులకు ఎవరికైన పిటిషనర్ డబ్బు బాకీ గాని ఇతర లావాదేవీలు కానీ ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ది.12-05-2023 న ఉదయం 10:30 ని.లకు హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షమందు తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో

వాయిదా ది.12-05-2023.

శ్రీ త్రిపురం రామకృష్ణ,
పిటీషనర్ తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.

66 శాతం ఉత్తీర్ణత: ఎంఇఓ జఫ్రుల్లా

ప్రజాశక్తి- వినుకొండ

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వినుకొండ మండలం 66% ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఓ జఫ్రుల్లా తెలిపారు. మొత్తం 954 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 630 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వినుకొండ పట్టణం బాలుర హైస్కూల్ నుండి జె. వెంకటేష్ ఇంగ్లీష్ మీడియం లో 583/600 మార్కులు సాధించే ప్రథమ స్థానంలో నిలిచారని అన్నారు. నిర్మల హైస్కూల్ నుండి పి. కీర్తన అనే విద్యార్థిని తెలుగు మీడియంలో 55 5/600 మార్కులతో మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. అలాగే ఉర్దూ మీడియం లో షేక్. పర్వీన్ 512/600 మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. **సత్తెనపల్లిరూరల్:** సత్తెనపల్లి మండలం లక్కరాజుగార్ల పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జి.శివ మాధవ రెడ్డి 590 మార్కులు సాధించి టాపర్ గా నిలిచాడు.ఫణిదం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నిమ్మగడ్డ దీప్తి 576 మార్కులు సాధించింది, సత్తెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (సుగాలీ) విద్యార్థి ఎన్ లక్ష్మి నరసింహ స్వామి 575 మార్కులు సాధించాడు. సత్తెనపల్లి మండలం లో 1208 విద్యార్థులకు గాను 1199 మంది విద్యార్థిని విద్యార్థులు పరీ క్షలకు హాజరయ్యారు. 678మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 590 మార్కులు సాధించిన శివ మాధవ రెడ్డిని సాధించినట్లు ఎంఇఓ ఎ వెంకటేశ్వరరావు తెలిపారు. కలెక్టర్ ఎల్ శివశంకర్ అభినందించారు. **అచ్చంపేట:** అచ్చంపేట మండలంలో పదవ తరగతి పరీక్షలకు548 విద్యా ర్థులకు గాను 349 మంది విద్యార్థులు ఉత్తీర్ణులవుగా 63.68 శాతం ఎంఈఓ రాజశేఖర్ తెలిపారు.**మాచర్ల :** రూరల్ పరిధిలోని తాళ్ళపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న కె పార్వతీ 583 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. పట్టణ పరిధిలోని జడ్పి బాలికల పాఠశాలకు చెందిన ఎస్కె సమీరా 577, జి ప్రవల్లిక 577 మార్కులు సాధించి మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో 54శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎం.ఇ.ఓ వేముల నాగయ్య తెలిపారు. **మాచవరం:** మోర్జంపాడు జిల్లా పరి షత్ హై స్కూల్ విద్యార్థిని గురి గే నవ్య శ్రీ 588 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో , మాచవరం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని షేక్ జాస్మిన్ 586 మార్కులతో రెండో స్థానంలో నిలిచారు. జీకే పబ్లిక్ స్కూల్ రాయల రాజేష్ 561 మార్కులతో మూడో స్థానంలో, వేమవరం జిల్లా పరి షత్ హైస్కూల్ విద్యార్థిని కామిశెట్టి వెంకట తిరుపతమ్మ 548 మార్కులు సాధించి నాలుగో స్థానంలో ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎస్వీఆర్ ప్రసాద్ తెలిపారు.

'మదర్ థెరిస్సా' 1,2వ ర్యాంకులు

ప్రజాశక్తి -దాచేపల్లి

ఎస్ఎస్సి ఫలితాలలో మండలంలో మొదటి, రెండో ర్యాంక్‌లను తమ విద్యా సంస్థ సాధించిందని మదర్ థెరిసా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ అంబటి చంద్రశేఖర్ తెలిపారు. మండలంలో మొదటి ర్యాంక్‌ను శ్రీ రామాంజనేయులు (583/600), రెండో ర్యాంక్‌ను శివమణి (580/600), సాధించినట్లు పేర్కొన్నారు. స్కూల్‌లో మూడోవ ర్యాంక్‌ను నవదీప్ (556/600), నాల్గో ర్యాంక్‌ను టి. శ్రీజ , ఐదో ర్యాంక్‌ను సందీప్ సాధించినట్లు తెలిపారు.

శ్రీసత్యసాయి విద్యా విహార్‌కు నూరు శాతం ఫలితాలు

ప్రజాశక్తి-మాచర్ల

మండలంలోని ప్రవేట్ పాఠశాలలో 10వ తరగతి పరీక్షలకు 580 మంది విద్యార్థులు హజరు కాగ, వారిలో 487 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎం.ఇ.ఓ వేముల నాగయ్య తెలిపారు. ఇంగ్లీష్ మీడియంలో 553 మందికి గాను 477 మంది ఉత్తీర్ణత సాధించారు. తెలుగు మీడియంలో 27 మందికి గాను 10మంది పాస్ అయినారు. ఈ ఫలితాలలో ఉచితంగా విద్యను అందించే శ్రీ సత్యసాయి విద్యా విహార్ నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు.

ఆత్మవిశ్వాసం,కష్టపడేతత్వంతో ఏదైనా సాధించొచ్చు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రతి ఒక్క విద్యార్థి దృఢమైన సంకల్పం, ఆశయం కలిగి ఉండాలని, ఆత్మ విశ్వాసం, కష్టపడేతత్వం ఉంటే సాధించలేనిది లేదని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. స్థానిక పండరీపురంలోని సిఐటియు కార్యాలయంలోని ఏలూరు సిద్ధయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం యుటిఎఫ్ ఎస్ఎఫ్ఐ, జెవి వి., డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జరు గుతున్న పాలిటెక్, ఎపిఆర్‌జెసి ఎంట్రన్స్‌కు ఉచ్చిత శిక్షణ పొందుతున్న విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న నిక్ గూర్చి వివరించారు. అత నికి కాళ్లుచేతులు లేకపోయినా, పలు వురు నిరుత్సాహ పరిచినా నిరుత్సాహపడ లేదని, ప్రపంచంలోనే గొప్ప పేరు తెచ్చుకున్నారన్నారు. పల్నాడు జిల్లా మొదటి కలెక్టర్ ఎల్.శివశంకర్ గురించి ఆయన ప్రస్తావించారు. విజయనగరం జిల్లాలోని ఓ మారుమూల గ్రామంలో జన్మించిన ఆయన ఎనిమిదిసార్లు ఐఎఎస్ పరీక్షలు రాసి చివరకు దానిని సాధించిన విష యాన్ని ప్రస్తావించారు. పదో తరగతి పాసైన ప్రతి విద్యార్థీ తమ భవిష్యత్తును ఎలా నిర్ణయించుకోవాలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతిలో 500 మార్కులు దాటిన విద్యార్థులు ఐఐఐటికు మొదటి ప్రాధాన్యత , ఇవ్వాలని, రెండో ప్రాధాన్యత గా ఎపిఆర్ జెసికు, మూడో ప్రాధాన్యతగా పాలీసెట్ ఎంట్రన్స్ రాయాలని సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, జన విజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షుడు దార్ల బుచ్చి బాబు, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, సిఐటియు మండల కార్య దర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

వంద శాతం ఉత్తీర్ణత సాధించిన నారాయణ

ప్రజాశక్తి-నరసరావుపేట

2022-2023 విద్యా సంవత్సరానికి సంబంధించి శనివారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తమ స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని నారా యణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.డి ఇంతి యాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామి రెడ్డిపేటలోని పాఠశాల వద్ద టపాసులు కాల్చి సంబరాలు జరి పారు. స్కూల్ అభినందన సభ ఏర్పాటు చేసి 589/600 మార్కులతో స్కూల్ లో ప్రథమ స్థానం సాధించిన రామి రెడ్డిపేటకు చెందిన ప్రయివేటు ఉద్యోగులైన బి.సుబ్రహ్మణ్యం, మధుమతి దంపతుల కుమారుడు బి.కార్తికేయతో పాటు ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు. 580 కు పైగా నలుగురు, 550కు పైగా 13 మంది, 500 కుపైగా 30 మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు తెలిపారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తూ విద్యా బోధన నారాయణ స్కూల్స్ ప్రత్యేకత అని స్కూల్ ఎజిఎం లక్ష్మణ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్కూల్ ఎఒ వి.తిరుపతిరావు అభినందించారు.

రెయిన్ బోకు ర్యాంకులు

ప్రజాశక్తి-కారెంపూడి

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో మొదటి స్థానాన్ని రెయిన్ బో స్కూల్ విద్యార్థి భవిష్యరెడ్డి సాధించింది.ఈ పరీక్షల్లో 589 సాధించింది. రెండో స్థానం కూడా అదే స్కూలుకు చెందిన వెంకట మనోజ్ కుమార్ సాధించాడు. ర్యాంకులు సాధించడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందని రెయిన్‌బో స్కూల్ కరస్పాండెంట్ వెంకట్రావు తెలిపారు.

'ఆక్స్‌ఫర్డ్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-నరసరావుపేట

ఎస్ఎస్సి పరీక్షా ఫలితాలలో ఆక్స్‌ఫర్డ్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారని స్కూల్ డైరెక్టర్లు రాజారెడ్డి, శంకర్‌రెడ్డి శనివారం పేర్కొన్నారు.ఎ.రేవంత్ రెడ్డి 595/600 వై.మధుసూధన్ రెడ్డి 590/600, జె.దినేష్ కుమార్ రెడ్డి 590/600, డి.జ్యోతిక 589/600, ఎస్. ధీరజ్ 589/600 మార్కులతో తమ స్కూల్ కు జిల్లా స్థాయిలో పేరు సంపాదించినట్లు తెలిపారు. 580 మార్కుల పైన 33 మంది విద్యార్థులు, 570 పైన 59 మంది విద్యార్థులు, 560 పైన 90 మంది విద్యార్థులు, 550 పైన 117 మంది విద్యార్థులు, 500 పైన 213 మంది విద్యార్థులు మార్కులు సాధించా రన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ లు ఉపాధ్యాయులు అభినందించారు.

శ్రీకాకతీయకు ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడులోని శ్రీ కాకతీయ హైస్కూల్ విద్యార్థులు పదో తరగతిలో ఘన విజయం సాధించినట్లు పాఠశాల నిర్వాహకులు శనివారం తెలిపారు. అవ్వారి జ్ఞానశ్రీ 587, చందా మాధురి 576,మన్నవ వర్షిణి 566,పఠాన్ సమీర 556 మార్కులు సాధించినట్లు తెలిపారు. 16 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శ్రీ కాకతీయ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు యస్. ఇందిరా దేవి, సెక్రటరీ, కరస్పాండెంట్ దీవి లలిత బాబు అభినందించారు.

గీతమ్స్ ప్రభంజనం

ప్రజాశక్తి-వినుకొండ

పదో తరగతి పరీక్ష ఫలితాలలో గీతమ్స్ విద్యార్థులు మార్కుల సునామీ సష్టించినట్లు పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ ఎం.కోటిరెడ్డి తెలిపారు. టి.మారుతి మల్లిక 600 మార్కులకు గాను 594 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించింది. ఇదేవిధంగా డి స్వాతి 589/ 600, ఎన్.రమ్య 589/600, టి. మైథిలి 584/600 , డి.నవ్య 583/600 , ఎ. తిరుమల 583/600, జె. జానకి 582/600 , బి.రమాతేజశ్విని 582/600, యన్. శివ కోటేశ్వరి 582/600 , వి.పుష్యమిత్ర 580/600 మార్కులు సాధించినట్లు తెలిపారు. పట్టణంలోనే అత్యధిక మార్కులు సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి, కరస్పాండెంట్ ఎం. కోటిరెడ్డి, డైరెక్టర్లు సిహెచ్.నారాయణ , కె.రమేష్ , విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.

జై భారత్ విజయకేతనం

ప్రజాశక్తి-క్రోసూరు



తమ పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో సత్తా చాటారని జై భారత్ విద్యా సంస్థల డైరెక్టర్ టి. జైనేంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ మొత్తం 147 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 128 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్, 10 మంది విద్యార్థులు సెకండ్ క్లాస్, 4 మంది విద్యార్థులు థర్డ్ క్లాస్ సాధించి మొత్తం 142 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 97 శాతం ఉత్తీర్ణత శాతం సాధించినట్లు తెలిపారు. మొత్తం 600 మార్కులకు గాను ముగ్గురు విద్యార్థులు అనుముల జశ్వంత్ రెడ్డి. చిల్కా పాల్ రాజ్, కుంభ మౌనిక లు 580 మార్కులను, అనగొండి హిమజ సరస్వతి, కజ్జం వెంకట సామ్రాజ్య లక్ష్మి సరయులు 579 మార్కులు, ముప్పాళ్ల నాగ వెంకట సాయి శ్రీ సాహితి 573 మార్కులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా 500 మార్కులకు పైగా 55 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. పరీక్ష రాసిన ప్రతి ముగ్గురు విద్యార్థులలో ఒకరు 500 పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ జైనేంద్రారెడి అభినందించారు.

సాయి వికాస్‌కు 95 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పదో తరగతిలో సాయి వికాస్ విద్యా సంస్థకు చెందిన శివమైత్రి 585 మార్కులు సాధించి పాఠశాల ప్రథమంగా నిలిచిందని ఆ సంస్టల యాజమాన్యం తెలిపింది. యు. యశ్వంత్ 584 మార్కులతో రెండోవ స్థానంలో, ఆర్.స్వాతి, జి.మోహన్, అనుపమ, వి.రాజా, నందినిలు 580 మార్కులు సాధించి మూడో స్థానం లో నిలిచారన్నారు. ఉత్తీర్ణత 95 శాతంగా ఉందని యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించింది.

ప్రజాశక్తి
గుంటూరు 5
ఆదివారం 7 మే 2023

పది ఫలితాల్లో మెరిసిన తారలు

ప్రథమ, ద్వితీయ, తృతీయ సానాలు సాధించిన విద్యార్థులు

ఆపిల్ విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి -మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల ఆపిల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థినులు పది ఫలితాల్లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకొని విజయ డంకా మోగించారు. ఎం జోష్నవి - 582, సిహెచ్ శ్రీలత- 578, పి సంధ్య- 578, వి. వోనిత సుప్రియ శ్రీ- 576, షేక్ తారిఖ్ అజీజ్-576, మార్కులు సాధించారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆపిల్ విద్యాసంస్థల డైరెక్టర్ ఇమ్మడి రవికుమార్, ప్రిన్సిపల్ మోరపాకుల అజయ్ కుమార్ అభినందించారు.

అత్యధిక మార్కులు సాధించిన మేఘున, పూజిత

ఇంటెల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- మేడికొండూరు

పదో తరగతి పరీక్ష ఫలితాలలో మండలంలోని పేరేచర్ల ఇంటిల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థినిలు విజయ దుందుబి మోగించారు. 127 మందికి గాను 94.5శాతం ఉత్తిర్ణత సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు మేఘనా -580, పి.పూజిత -578 సాధించి తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఇంటెల్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కోనూరి జయ కుమార్ విద్యార్థినులను అభినందించారు. ప్రిన్సిపల్ కోనూరి రాణి జయకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ రన్ను హుస్సేన్, పలువురు అధ్యాపకులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన ఎస్ఎల్ఎం చైతన్య స్కూల్ విద్యార్థులు

ఎస్ఎల్ఎం చైతన్య హై స్కూల్ అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి -మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని ఎస్ఎల్ఎం చైతన్య హై స్కూల్ అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పి. సుభాషిని తెలిపారు. 500 మార్కులు పైగా 12 మంది విద్యార్థులు సాధించినట్లుగా తెలిపారు. కే లక్ష్మీ ప్రసన్న 568 మార్కులు, జి వంశీకృష్ణ 553 మార్కులు, వై కిషోర్ కుమార్ 550, పి. మహోన్నత 550, పి బాల భగత్ 543, టి గిరీష్ 539, ఏ మణిదీపక్ 538, పి రాకేష్ 5 26, డి. యశ్వంత్ 525, ఏ. తేజమణి 512, బి. చరణ్ శివతేజ 508 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. 87శాతం ఉత్తీర్ణత సాధించినట్లుగా తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎస్. వెంకటేశ్వరావు, డైరెక్టర్ ఎస్ బాలకష్ణ అభినందనలు తెలిపారు.

మున్సిపల్ హైస్కూల్లో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి పట్టణంలో గల మున్సిపల్ హైస్కూల్లో పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఈ హై స్కూల్ నుండి 208 విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 120 మంది ఉత్తీర్ణత సాధించినట్లుగా తెలిపారు. జి ఈశ్వరి శ్రీ 569 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. 500 పైగా మార్కులు 23 మంది విద్యార్థులు సాధించినట్లుగా తెలిపారు.

సెయింట్ ఫ్రాన్సిస్ నూరు శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి- మంగళగిరి

పట్టణంలోని సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లుగా పాఠశాల కరస్పాండెంట్ కె.వి ఫ్రాన్సిస్ శనివారం తెలిపారు. 550 మార్కులు పైగా పదిమంది విద్యార్థులు సాధించినట్లుగా తెలిపారు. ఎస్ జెస్సికా 576 మార్కులు సాధించినట్లు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించినట్లు తెలిపారు.

దాక్షిణ్యను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పదిలో బాలికోన్నత పాఠశాల సత్తా

ప్రజాశక్తి-తెనాలి:పదోతరగతి ఫలితాల్లో స్థానిక కొత్తపేటలోని మున్సిపల్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు సత్తాచాటారు. ప్రధానోపాధ్యాయిని వి.శాంత కుమారి వెల్లడించిన వివరాల ప్రకారం 600 మార్కులకు వి.దాక్షిణ్య 588 మార్కులతో రాష్ట్రస్థాయిలో సత్తాచాటిందన్నారు. అలాగే ఎస్కె ఆసిన్ 577, బి.వెంకటసుమశ్రీదేవి 573, ఎన్.ధరణి 569, బి.ఛాముండేశ్వరి సింగ్ 560, కె.లావణ్య 559, కె.భావన 557, ఎస్కె ఫిర్దౌస్ 554, షేక్ ఆయేషా 550 మార్కులు సాధించారు. మొత్తం పాఠశాల నుంచి 141 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 128 మంది ఉత్తీర్ణులయ్యారు? 91 శాతం ఉత్తీర్ణత సాధించింది. ప్రతిభ చూపిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయినితో పాటు సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ దాసరి మురళీకాంత్

నెహ్రూ నికేతన్ జయకేతనం

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో జయకేతనం ఎగురవేశారు. శనివారం పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ దాసరి మురళీకాంత్ ఫలితాల వివరాలను వెల్లడించారు. పాఠశాల నుంచి మొత్తం 99 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు చెప్పారు. వారిలో సిహెచ్ పద్మప్రియ, వై.కావ్యశ్రీ రాగిణి 600 మార్కులకు 579 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. అలాగే ఎం.పూజిత, ఎస్కె అఫ్జల్ రిహానా 578, ఫాలాక్షకుమార్ 573, వి.సోహన్ 571 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా మురళీకాంత్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను జ్ఞాపికలతో అభినంనదించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ సుకుమార్‌బాబు

పది ఫలితాల్లో వివేక విజయభేరి

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

పట్టణంలోని వివేక పాస్టర్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అద్భుత ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా జరిగిన సక్సెస్ మీట్‌లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు వివేకా పాస్టర్ స్కూల్ డైరెక్టర్ ఉప్పల సుకుమార్ బాబు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొసనా సరస్వతి 588 మార్కులు సాధించగా, కాజా శశి ప్రియ, కుర్ర జ్ఞాన శ్రీ, మహమ్మద్ ఆసియాలు 585 మార్కులు సాధించారని తెలిపారు. 580 మార్కులకు పైగా 8 మంది సాధించటంతో పాటు 35 మంది విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించారని సుకుమార్ తెలిపారు. అదేవిధంగా 59 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడంతోపాటు 73 మంది విద్యార్థులు డిస్టింక్షన్‌లో పాస్ అయినట్లు ఆయన తెలిపారు. తెలుగు సైన్సు మ్యాథమెటిక్స్ సబ్జెక్టులలో వివేక పాఠశాల విద్యార్థులు 100కు 100 మార్కులు సాధించగా హిందీ ఇంగ్లీషు సబ్జెక్టులలో 100కు 99 మార్కులు సాధించడం విశేషం అని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన ద్యార్థులకు , వారి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు డైరెక్టర్ సుకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విజేత విద్యార్థులు

పది పరీక్షలలో విజేత విద్యార్థుల ప్రతిభ

మంగళగిరి రూరల్

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పెదవడ్లపూడి విజేత హై స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటారు. శనివారం హై స్కూల్ డైరెక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు వివరాలను వెల్లడించారు. మొత్తం పరీక్షలకు 101 మంది హాజరు కాగా 500 మార్కులకు పైగా 37 మంది, 400మార్కులకు పైగా 76మంది, మొదటి శ్రేణిలో 86మంది నిలిచారని వివరించారు. విజేత హైస్కూల్‌కు చెందిన వై వెంకటేశ్వరరావు 586, వి నిహారిక 582, బి వెంకట రమ్య శ్రీ 580 మార్కులు సాధించి హైస్కూల్ టాపర్లుగా నిలిచినట్లు చెప్పారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నంది పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి -పెదనందిపాడు రూరల్

పది ఫలితాలలో పెదనందిపాడు నంది హైస్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. నంది హైస్కూల్‌లో పదో తరగతి పరీక్షకు మొత్తం 26 మంది విద్యార్థులు హాజరవగా, అందులో వి. శ్రావణి 96 శాతం మార్కులు తెచ్చుకొని స్కూల్‌లో మొదటి స్థానంలోనూ, ఎం. హర్షిని 95 శాతం మార్కులతో ద్వితీయ స్థానంలోనూ, కె. వైష్ణవి 94 శాతం మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. 2012 నుంచి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం 10వ తరగతి లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా పిఏఎస్ కళాశాల పాలకవర్గ అధ్యక్షులు విశ్రాంత ఏఎస్పి కాళహస్తి సత్యనారాయణ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ లావు రత్తయ్య విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.,

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు , యాజమాన్యం

పది ఫలితాల్లో చాణక్య హైస్కూలుకి ప్రథమ స్థానం

ప్రజాశక్తి - చేబ్రోలు

పది ఫలితాలలో మండలంలో చాణిక్య హై స్కూల్ విద్యార్థి షేక్ అజీజ్ 591 మార్కలతో ప్రథమ స్థానం సాధించినట్లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తెలిపారు. జి గౌతమ్ సాయి 583, దాసరి విన్నీ శ్రీ 577 మార్కులతో స్కూల్ ద్వితీయ , తృతతీయ స్థానాలలో నిలిచారు. ఇంకా 15 మంది విద్యార్థులు 500 లకు పైగా మార్కులు సాధించారు.ఉత్తమ ఫలితాలు సాధించి స్కూల్‌ను మండలంలో ప్రథమ స్థానంలో నిలిపిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు

షేక్ అజీజ్

విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం

ఉత్తమ ఫలితాల సాధనే ప్రెసిడెన్సీ లక్ష్యం

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని ప్రెసిడెన్సీ స్కూల్ విద్యార్థులు ఎక్కువ మంది 500 మార్కులకు పైగా సాధించారని స్కూల్ డైరెక్టర్ వాసిరెడ్డి బన్‌బాబు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రన్సిపల్ వాసిరెడ్డి ఆశాలత, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్‌బన్‌బాబు మాట్లాడుతూ పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులు అత్యధిక మార్కలు సాధించారన్నారు. ఉత్తమ పరీక్ష ఫలితాలను సాధించటం ప్రసిడెన్సీ హైస్కూలు లక్ష్యం అని అన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - చేబ్రోలు

చేబ్రోలు మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ హై స్కూలు పదో తరగతి పరీక్షల్లో ఎక్కువమంది అత్యధిక మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. వేజండ్ల హైస్కూలులో షేక్ గౌసియా 570 మార్కులు సాధిచి స్కూల్ టాపర్ నిలిచింది.6 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు.

షేక్ గౌషియా

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాకోడూరు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో దాసరి భాను శ్రీ 586 మార్కులు సాధించి స్కూలు టాపర్‌గా నిలిచింది. ఏడు మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా విజయం సాధించారు.

మండలంలో 75 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-కొల్లిపర

పదో తరగతి పరీక్షకు మండలంలో 433 మంది విద్యార్థులు పరీక్ష హాజరుకాగా 323 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారాని ఎంఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు. మొత్తంగా 75 శాతం ఉత్తీర్ణత సాదించినట్లు ఆయన చెప్పారు. అత్తోట హై స్కూల్ కు చెందిన ఎ. గోవర్ధన నాయుడు 600 మార్కులకు గాను 582 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. తూములూరు హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని తమ్మా నిహారికకు 580 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలోనూ. కొల్లిపర హైస్కూల్ కు చెందిన నాలా రజిత 574 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారన్నారు.

ఎ. గోవర్ధన నాయుడు

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-నరసరావుపేట

జగనన్న పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమం పనుల వేగం పెంచాలని కాలనీల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు. నరసరావుపేట మండలంలోని ఇక్కుర్తి అర్బన్ హౌసింగ్ లేఔట్ ను శనివారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు.జగనన్న కాలనీలలో జరుగుతున్న నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. లేఔట్ లో లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలనీలో అప్రోచ్ రోడ్ నిర్మాణం వెంటనే చేపట్టాలని, గహ నిర్మాణాలకు అవసమైన నీటిని సరఫరా చేసేందుకు అవసరమైన బోర్లు వేసేందుకు అంచనాలు తయారు చేయాలన్నారు. కాలనీలో విద్యుత్తు నిర్మాణాలకు సంబంధించి స్థంబాల ఏర్పాటుకు అంచనాలను తయారు చేయాలని సూచించారు.

గృహ నిర్మాణాలకు సంబంధించిన పనుల వేగం పెంచాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ శాఖ అధి కారి వేణుగోపాలరావు, జడ్పిటిసి పి.చిట్టిబాబు తది తరులు పాల్గొన్నారు.

ఇక్కుర్తి గ్రామంలో జగనన్న కాలనీని పరిశీలిస్తున్న కలెక్టర్ తదితరులు

పెంచిన గ్యాస్, నిత్యావసరాల ధరలను తగ్గించండి

ప్రకాశక్తి-చిలకలూరిపేట

పెంచిన గ్యాస్, నిత్యావసర ధరలను తక్షణమే తగ్గించాలని ఎమ్మెల్సీ కెఎ స్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శని వారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మణరావు మాట్లాడుతూ అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర తగ్గినా పెట్రో, గ్యాసు ధరలు పెంచటం శోచనీయమన్నారు. ఈ సందర్భంగా విశాఖ ఉక్కు పరిశ్రమ గురించి ఆయన ప్రస్తావించారు. కేంద్రం కారుచౌకగా అమ్మకానికి పెట్టారని కార్మికులు పెద్ద ఎత్తున్న ఉద్యమిస్తుంటే రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టీడీపీ, జనసేనా మోడీ ప్రాపకం కోసం కనీసం మద్దతు పలికిన పాపన పోలేదని విమర్శించారు. ప్రతిపక్షాలు ఐక్యం గా మెలగి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపు నిచ్చారు. అనంతరం అఖిల పక్షంలోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వండి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

గ్రామపంచాయతీ వర్కర్స్ కు పెండింగ్ వేతనాలు ఇవ్వా లని కోరుతూ మండలంలోని తుమ్మలచెరువులో రెండోరోజు నిరవధిక శిబిరాన్ని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్య దర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరు మొత్తం శుభ్రం చేసే పారి శుధ్య కార్మికులకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోవడం హేయమైన చర్య అని అన్నారు. పెండింగ్ జీతాల కోసం అడి గితే అధికారులు, గ్రామ సర్పంచ్ తమకు సంబంధం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ఉద్యమాన్ని దశల వారీగా కొనసాగిస్తామని, సమస్య పరిష్కారమయ్యే వరకూ జిల్లా ఉద్యమంగా మారుస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సమ్మె శిబిరాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కోట సాయి కుమార్, ఎమ్మార్పీ ఎస్ పల్నాడు ఏరియా నాయకులు ఎం. బాబు, మాతంగి, సత్యా నందం, జడ్డా బాబు, డిసునీత సందర్శించారు.

పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో డాక్టర్ బి.అర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు విజయ దుందుంభి మోగించారు. మొత్తం విద్యార్థులు 101 మంది పరీక్షకు హాజరవ్వగా 62 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.మిగతా 39 మంది కూడా ఒక మార్క్ రెండు మార్కుల తోనే ఫెయిల్ అయ్యారని ప్రిన్సి పాల్ లక్ష్మీరాజ్యం తెలియజశారు. 61.35 ఉత్తీర్ణతా శాతం సాధించారని తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో గత యేడాది తో పోలిస్తే ఈ ఏడాది ఫలితాలు కొంచెం మెరుగ్గా వచ్చాయని మొత్తం 90 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా 46 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, 51 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రధానో పాధ్యాయులు ఐ.వెంకటేశ్వర్లు తెలిపారు. **వెల్దుర్తి:** మండల పరిధిలో ఉత్తీర్ణత శాతం చాలా తక్కువగా నమోదైనట్లు ఎంఈఓ అల్లి సురేష్ తెలిపారు. మండలంలోని 8 పాఠశాలల్లో 420 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలో 175 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండలం మొత్తం మీద 42 శాతం ఉత్తీ ర్ణత సాధించినట్లు తెలిపారు. **అచ్చంపేట:** మండలంలో పదవ తరగతి పరీక్షలకు 548 విద్యార్థులకు గాను 349 మంది విద్యార్థులు ఉత్తీర్ణులవుగా 63.68 శాతం ఎంఈఓ రాజశేఖర్ తెలిపారు.**అమరావతి:** మండల పరిధిలోని పదవ తరగతి ఉత్తీ ర్ణత శాతం 65 శాతం ఉందని ఎంఈఓ మేడా శ్రీనివాసరావు తెలిపారు. **మాచ వరం:** మండలంలోని మోర్జంపాడు జిల్లా పరి షత్ హై స్కూల్ విద్యార్థిని గురి గే నవ్య శ్రీ 600 మార్కులకు 588 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో , మాచవరం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని షేక్ జాస్మిన్ 586 మార్కులతో రెండో స్థానంలో నిలిచారు. జీకే పబ్లిక్ స్కూల్ రాయల రాజేష్ 561 మార్కులతో మూడో స్థానంలో, వేమవరం జిల్లా పరి షత్ హై స్కూల్ విద్యార్థిని కామి శెట్టి వెంకట తిరుపతమ్మ 548 మార్కులు సాధించి నాలుగో స్థానంలో ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎస్వీఆర్ ప్రసాద్ తెలిపారు.

నకరికల్లు: మండలంలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 565 మంది కి గాను 381మంది పాస్ అయినట్లు మండల విద్యాశాఖ అధికారి కిరణ్మయి తెలిపారు. కుంకులగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నందిగం జెస్సికా 580 మార్కులతో మొదటి స్థానం సాధించగా, కొర్లపాటి బాల చౌడయ్య 569 మార్కులతో రెండో స్థానం, మూడవ స్థానాన్ని చల్లగుండ్ల విశ్వశాంతి స్కూల్ విద్యార్థిని మారెళ్ళ కవిత568 మార్కులు సాధించినట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 173 మంది బాలురు 208 నుండి బాలికలు ఉత్తీర్ణత సాధించి నట్లు తెలిపారు. **బెల్లంకొండ:** మండలం లోని అన్ని పాఠశాలల విద్యార్థులు 219 మంది పరీక్షకు హాజరు కాగా 158 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు బెల్లంకొండ ఎంఈఓ బి. మల్లికార్జున శర్మ తెలిపారు. **రాజుపాలెం:** మండలంలో 67 శాతం ఉత్తీర్ణత శాతం వచ్చిందని ఎంఈఓ మల్లికార్జున శర్మ తెలిపారు. మండల టాపర్ గా నెమలిపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని రోనీక 570 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. నెమలిపురి జిల్లా పరిషత్ పాఠశాలలకు చెందిన రాజేష్ 562 మార్కులతో ద్వితీయ స్థానం లో నిలిచినట్లు తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 35 మంది విద్యా ర్థులకు గాను 14 మంది ఉత్తీర్ణత సాధించ డంతో తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేశారు.**ముప్పాళ్ల:** మండల కేంద్రంలోని ముప్పాళ్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని పాపాబత్తుల అమూల్య గ్రేస్ 562 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమస్తానంలో నిలవగా మాదల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి జిడిమళ్ల వీరేంద్ర 578 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచాడు.ముప్పాళ్ల గ్రామానికి చెందిన నాము దివ్య జ్యోతి నర్సారావు పేటలోని ప్రైవేటు పాఠశాలలో చదువుతూ 579 మార్కులు సాధించింది. **ఈపూరు:** మండలంలో 72.39 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలం లోని ఇనిమెళ్ళ జడ్పీ హైస్కూల్ కు చెందిన విద్యార్థిని షేక్ సలీమా 566 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం సాధించగా, బొగ్గరం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎం భాను 564 మార్కులతో ద్వితీయ స్థానం, ఈపూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎం గ్రేస్ 560 మార్కులు కేజీబీవీ విద్యార్థిని బి రమ్య 560 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. ఏపీ మోడల్ స్కూల్ చెందిన విద్యార్థిని ఎం.శివపార్వతి 554 మార్కు లు, కొచ్చర్ల జడ్పీ హైస్కూల్ కు చెందిన విద్యార్థిని బి ఆదిలక్ష్మి 551 మార్కులు సాధించారు.**రొంపిచర్ల:** మండలంలో 56.12 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారని ఎంఇఒ కెపి బాబురెడ్డి తెలిపారు. మండలంలో మొత్తం 351 మంది విద్యార్థులు హాజరు కాగా 197 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారని అన్నా రు. పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధిం చిన విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, గ్రామస్తులు అభినందించారు. **పిడుగురాళ్ల :** మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో 54 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. పట్టణం లోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిని జి. సృతి 600లకు గాను 580 మార్కులతో ప్రభుత్వ పాఠశాలలో మండలం ఫస్ట్‌గా నిలిచింది. **పెదకూరపాడు:** మండలంలో మొత్తం పదవ తరగతి విద్యార్థులు 509 మంది పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ ప్రసాదరావు తెలిపారు. వారిలో 324 మంది పాసైనట్లు సగటు 63.6 శాతం ఉత్తీర్ణత సాధించి నట్లు వివరించారు. **నూజెండ్ల:** జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల నూజెండ్ల విద్యా ర్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మండల స్థాయిలో మొదటి ఐదు స్థానాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూజెండ్ల విద్యార్థులు సాధించారు. 554 మార్కులతో ఇ.భానుప్రియ మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. 553 మార్కులతో సోము నవ్యశ్రీ ద్వితీయ స్థానం, 550 మార్కులతో ఎం.సుబ్బారెడ్డి తృతీయ స్థానం, '546 మార్కులతో కర్నాటి రాజ శేఖర్‌రెడ్డి నాలుగో స్థానం, 545 మార్కులతో జి.శ్రీనివాస్ ఐదో స్థానం సాధించారు. ఈ విషయాన్ని ఎంఇఒ సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. 11 మంది విద్యా ర్థులు 500 పైగా మార్కులను సాధించారు. 138 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 88 విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. 64 శాతం ఉత్తీర్ణత సాధించారు. **నాదెండ్ల:** మండలం గణపవరంలోని శ్రీ ఎలపల్లి భద్రాచలం ఉన్నత పాఠశాల విద్యార్థి పత్తిపాటి నాగ యశ్వంత్ 578 మార్కులు సాధించి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానం గా నిలిచాడు .అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలో మండలంలో ఈతరం విద్యాసంస్థల విద్యార్థులు కట్ట నాగ ప్రవీణ్ 578 ప్రథమ స్థానం సాధించగా మరో విద్యార్థి ఎర్రం వెంకట నాగ సాయి 576 ద్వితీయ స్థానం సాధించారు. వారిని ఈతరం విద్యా సంస్థల డైరెక్టర్లు బండారుపల్లి సత్యనారా యణ పాటి బండ్ల శివరామకష్ణ ప్రసాద్ లు అభినందించారు. **చిలకలూరిపేట:** పట్టణ పరిధిలోని పసుమర్రు లో గల శ్రీ మద్ది కామయ్యా జెడ్పి పాఠశాలకు చెందిన విద్యార్థినిలు టీ. హిమబిందు 574/600 , పి.రూపాంజలి 569/600 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాలు షేక్ మొహమ్మద్ యాసిన్ తెలిపారు. వారిని ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా అభినందించినట్లు ఆయన తెలిపారు. పరీక్షలు రాసిన వారు మొత్తము 67 మంది గాను 42 మంది ఉత్తీర్ణులు అయ్యారని ఉత్తేర్ణత శాతం 63 గా ఉందన్నారు. పాస్ కానీ వారికి కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తేర్ణత కోసం గట్టి ప్రత్నం చేస్తామ న్నారు. ఈ సందర్భంగా వారికి మనో ధైర్యాన్ని తెలిపామన్నారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జెసి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

గత రెండు క్రితం కురిసిన ఆకాల వర్షాలకు మండలంలో దెబ్బతిన్న పంటలను శనివారం జాయింట్ కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి పరిశీలించారు.ఈ సందర్భంగా రుద్రవరం గ్రామంలో పర్యటించిన జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ వరి పంటను పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడుతూ జిడిసిఎంఎస్ ద్వారా మండలంలోని ఇరుకుపాలెం లో ప్యాడీ పర్చేజ్ ప్రొక్యూర్మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, దెబ్బతిన్న రైతులు తమ ధాన్యాన్ని ఆ కేంద్రంలో అమ్ముకోవచ్చున్నారు. ధాన్యం సేకరణలో లోడింగ్ చార్జీలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గన్ని బ్యాగ్స్ కూడా రైతులకు అందజేస్తామని, రైతులు తమ ధాన్యాన్ని ప్యాడీ పర్చేజ్ ప్రొక్యూర్మెంట్ కేంద్రానికి తరలించాలని రైతులకు సూచించారు.

'ఉపాధి హామీ'లో సైట్ సూపర్‌వైజర్లను నియమించండి: వ్య.కా.స.

ప్రజాశక్తి-నరసరావుపేట

ఉపాధి హామీ పథకంలో సైట్ సూపర్వైజర్ల నియమించి ఒక్కొక్క ఉపాధి కూలికి రూ.10 చొప్పున వేతనాలు చెల్లించాలని, వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వర రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవడానికి వ్యవసాయ కార్మిక సంఘం చేపట్టిన పని ప్రదేశాల వద్దకు బైక్ యాత్ర కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం నరసరావుపేట మండలంలోని పాలపాడులో పర్యటించారు. గ్రామంలోని వ్యవసాయ కూలీలను కలుపుకొని వీధులలో తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వహించడంలో విధివిధానాలన్నీ ఢిల్లీ నుంచి నిర్ణయించే బదులు, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం విధివిధానాల నిర్ణయించుకోవడానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. మన రాష్ట్రంలో పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పనులు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవడానికి మే 22 న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో పెద్ద ఎత్తున కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ముల నాగేశ్వరరావు, పాలపాడు గ్రామ కార్యదర్శి పూనూరు ఇశ్రాయేలు, సురేష్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు ఇవ్వండి

ప్రజాశక్తి-నరసరావుపేట

ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు సరఫరా చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పరగటిచర్ల గ్రామ కార్యదర్శి గోవిందు మస్తాన్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 15 ఏళ్ల క్రితం గడ్డపారలు, పనిముట్లు ఇచ్చారని మళ్ళీ ఇంత వరకు ఇవ్వలేదని తెలిపారు. 200 రోజుల పని దినాలు రూ 600/- వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22 న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను కూలీలకు పంపిణీ చేశారు.

స్టేడియంను వెంటనే ప్రారంభించండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలో క్రీడా సముదాయాన్ని వెంటనే ప్రారంభించాలని డివైఎఫ్ఐ పల్నాడు జిల్లా అధ్యక్షులు వంగర తులసి డిమాండ్ చేశారు.సత్తెనపల్లి డివైఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు తులసి మాట్లాడుతూ క్రీడా సముదాయం నిర్మాణం పూర్తి అయినా ఇంతవరకు ప్రారంభించలేదని అన్నారు. వెంటనే ప్రారంభించి తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మే 15 తేదీ లోపు ప్రారంభించక పోతే ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో తామే ప్రారంభిస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ కె నగేష్ కు వినతిపత్రం అందజేశారు.

రాజధాని పారిశుద్ధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి - తుళ్లూరు

అనంతవరం గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు శేషయ్యను వెంటనే పనిలోకి తీసుకోవాలని శనివారం రాజధాని గ్రామాలైన తుళ్లూరు, నెక్కల్లు,అనంతవరంలో పారిశుద్ధ్య కార్మికులు పని విరామ సమయంలో నిరసనలు చేపట్టారు.సిఆర్‌డిఎ సూపర్‌వైజర్‌ల వేధింపులకు విసిగి వేసారిన పారిశుద్ధ్య కార్మికులు,పనులు మానేసి ఇతర పనులు వెతుక్కుంటూ వెళ్తున్నారని రాజధాని ఏరియా పారిశుద్ధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి తెలిపారు. కొంతమంది సిఆర్‌డిఎ సూపర్‌వైజర్‌లు వ్యవహరిస్తున్న ఒంటెత్తు పోకడలు మానుకుంటే మంచిదని అన్నారు.కార్మికులేమీ మీ బానిసలు కాదని,వారికి కూడా ఆత్మగౌరవం ఉంటుందని అన్నారు.పారిశుద్ధ్య కార్మికులను తూలనాడితే సిఐటియు చూస్తూ ఊరుకోదని అన్నారు. అకారణంగా పని నుండి నిలిపివేసిన కార్మికుడు శేషయ్యను పనిలోకి తీసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే విజయవాడ సిఆర్డిఏ కార్యాలయం ఎదుట ఆందోళనలు చేపడతామని అన్నారు.పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన ఆందోళనలకు రాజధాని గ్రామాల్లోని ప్రజలు, వివిధ సంఘాలు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని రవి కోరారు.

నిరసన తెలుపుతున్న రాజధాని పారిశుద్ధ్య కార్మికులు

సమ్మర్ కోచింగ్ క్యాంప్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కొల్లిపర

గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదేశాల మేరకు కొల్లిపర శివారు బుదిబండివారి పాలెం శాఖ గ్రంథాలయంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారి బి సుబ్బారావు తెలిపారు . శనివారం గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సమ్మర్ క్యాంప్ పోస్టర్ ఆవిష్కరించారు. గ్రంథాలయాధికారి సుబ్బారావు మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు ఈ నెల 8వ తేదీ నుండి జూన్ 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులకు విజ్ఞానం వినోదం, స్పోకెన్ ఇంగ్లీష్ ,సైన్సు, రీడింగ్,డ్రాయింగ్ ఆటపాటలపై శిక్షణ ఇస్తారని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-కొల్లిపర

జగనన్న కాలనీలోని గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవో పి శ్రీనివాసులు అన్నారు. హౌసింగ్ డే సందర్భంగా శనివారం మండలంలోని శివలూరు గ్రామంలోని జగనన్న కాలనీలో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. వేసవికాలం కావున గృహ నిర్మాణాలకు అనువైన పరిస్థితులు ఉన్నాయని నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. అంతేకాక లేఅవుట్లలో మెరకలకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాంచారయ్య, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, మాజీ ఎంపీటీసీ పచ్చవ రమేష్‌లు పాల్గొన్నారు

100 రోజుల ఉపాధి పనులు కల్పించాలి

ప్రజాశక్తి-కొల్లిపర

పేదలకు 100 రోజులు ఉపాధి హామీ పనులు కల్పించాలని ఎంపీడీవో పి శ్రీనివాసులు అన్నారు. శనివారం కొల్లిపర శివలూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 5.34 కోట్ల నిధులతో ఉపాధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఉపాధి కూలీల హాజరును పరిశీలించారు. ప్రతిరోజు కూలీలు ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా పనులకు హాజరుకావాలని సూచించారు.కార్యక్రమంలో ఎన్ఆర్‌జిఎస్ ఏపీఓ నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్ రవి పాల్గొన్నారు

రాజధాని పారిశుద్ధ్య కార్మికులపై వేధింపులు ఆపండి

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి బి. లక్ష్మణరావు

ప్రజాశక్తి - తుళ్లూరు:రాజధాని పారిశుద్ధ్య కార్మికులపై వేధింపులను తక్షణమే ఆపాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సిఐటియు గుంటూరు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు హెచ్చరించారు.శుక్రవారం రాత్రి స్థానిక సిఐటియు కార్యాలయంలో సంఘం అధ్యక్షురాలు చెరుకూరి సుశీల అధ్యక్షతన రాజధాని పారిశుద్ధ్య కార్మికుల విస్తృత సమావేశం జరిగింది.సమావేశంలో లక్ష్మణరావు మాట్లాడుతూ, కారణం లేకుండా పనిలోకి రావద్దన్న పారిశుద్ధ్య కార్మికుడు శేషయ్యను వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ పరికరాలు తక్షణం అందజేయాలన్నారు.రాజధాని పారిశుద్ధ్య కార్మికులపై వేధింపులు నిలిపివేయకపోతే జిల్లా వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో నిరసనలు చేపడతామన్నారు. భరించరాని దుర్గంధం వెదజల్లుతున్నచెత్త ప్లాస్టిక్ ఏరించి అమ్ముతున్న సిఆర్‌డిఏ సూపర్వైజర్లు కార్మికులకు కనీస రక్షణ పరికరాలు ఇవ్వాలనే విషయం తెలియదా.. అని లక్ష్మణరావు ప్రశ్నించారు.కార్మికులకు కనీసంమాస్కులు ఇవ్వడానికి కూడా సిఆర్డిఏ వద్ద డబ్బులు లేవా అని నిలదీశారు .కార్మికులకు నెలల తరబడి ప్రావిడెంట్ ఫండ్ వారి ఖాతాల్లో జమ చేయకపోవడం చట్టరీత్యా నేరమని అన్నారు.రాజధాని ఏరియా పారిశుద్ధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం రవి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి ఏ గ్రామంలో కార్మికుల ఆ గ్రామంలో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తుండగా క్రొత్తగా గత రెండు నెలల నుండి కార్మికులను ఈ గ్రామనుండి ఆ గ్రామం ఆ గ్రామం నుండి ఈ గ్రామం పంపిస్తూ, దుర్గంధం వెదజల్లే చెత్త డంపుల్లో,తీవ్రమైన ఎండల్లో పని చేయించడం వల్ల ఇప్పటికి 20 మంది కార్మికులు ఆసుపత్రుల పాలయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాజధాని పారిశుద్ధ్య కార్మికుల విషయంలో సీఆర్‌డిఏ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని వేధింపులను నిలవరించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రవి హెచ్చరించారు.సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు మాట్లాడుతూ, రాజధాని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు పారిశుద్ధ్య పనులు మానేసి వేరే పనులు వెతుక్కునే పరిస్థితులను సిఆర్‌డిఏ అధికారులు తీసుకురావడం దుర్మార్గమని అన్నారు.వేధింపులు తాళలేక రాజధాని గ్రామాల్లో పనిచేస్తున్న కార్మికులు పనులు మానేస్తున్నారని అన్నారు. వివిధ గ్రామాల నుండి కార్మికులను చెత్త డంపులకు పంపించి ప్లాస్టిక్ వస్తువులు ఏరించే దానికన్నా, గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.సమావేశంలో కార్మిక సంఘం నాయకులు మాట్లాడారు.

తడిసిన పంట పరిశీలన

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న జొన్న మిరప పసుపు పంటలను మండల వ్యవసాయ అధికారి,ఉద్యానవన అధికారి మండలంలోని గొడవర్రు గ్రామంలో పర్యటించి తడిసిన పంటను పరిశీలించారు. తడిసిన పంటను ఆరబెట్టుకునేందుకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. పంట రేటు సగానికి సగం పడిపోయే అవకాశాలు ఉన్నాయని అధికారులు అన్నారు. ప్రభుత్వం తడిసిన పంటను కొని ఆదుకోవాలని రైతులు అధికారులను కోరారు. ఉన్నతాధికారులకు రిపోర్టు పంపిస్తామని మండల వ్యవసాయ అధికారి బి శ్రీనివాస నాయక్ అన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రారంభమైందని కనీస మద్దతు ధర క్వింటాళ్లకు రూ.1962 లకు కొనుగోలు చేశారని రైతులు అందరూ వారి పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శివసత్యం బాబు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మొక్కజొన్నను పరిశీలిస్తున్న అధికారులు

పెండింగ్ జీతాలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి- మంగళగిరి

సిఆర్‌డిఏ నుండి ఎంటిఎంసీకి బదలాయించబడ్డ 105 మంది మున్సిపల్ కార్మికులకు రెండు నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని సిఐటియు నాయకులు కోరారు. శనివారం మంగళగిరి కార్పొరేషన్ కమిషనర్ యు శారదా దేవికి సిఐటియు నాయకులు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. కార్మికులకు జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ శారద దేవి హామీ ఇచ్చారు. కమిషనర్‌ను కలిసిన వారిలో. ఏంటీఎంసీ సిఐటియు కన్వీనర్ ఎస్.చంగయ్య,సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి మున్సిపల్ కార్మికులు ఉన్నారు.

ఆస్పత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, మురుగుడు హనుమంతరావు

నూతక్కిలో పశువుల ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి- మంగళగిరి రూరల్

మండలంలోని నూతక్కిలో పశువుల ఆసుపత్రిని శనివారం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి , పాడి పశువుల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆర్ఐడిఎఫ్ ద్వారా సుమారు రూ.40 లక్షల నిధులను, నగరపాలక సంస్థ నుంచి సుమారు రూ. 10 లక్షల వెచ్చించి ఈ భవనాన్ని నిర్మించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మరుగుడు హనుమంతరావు, అప్కో చైర్మన్ గంజి చిరంజీవి,పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు , రైతులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- మంగళగిరి

మంగళగిరి నగరంలోని టిప్పర్ల బజార్ అంజుమన్ షాదీఖానాలో శనివారం మై మదర్స్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. డాక్టం ఖాన్, డాక్టర్ ఎన్.పర్వీన్ ఆధ్వర్యంలో గర్భధారణ సమస్యలు, గ్యాస్ ట్రబుల్, కిడ్నీ, లివర్, థైరాయిడ్, షుగర్, బిపి, రక్తహీనత, మలేరియా, నొప్పులు, కీళ్లవాతం, జ్వరం, దగ్గు, ఆయాసం, నెమ్ము మొదలగు వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు ఉచితంగా పంపిణీ చేశారు.అలానే షుగర్, బిపి, రక్త పరీక్షలు, థైరాయిడ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.

నాడు-నేడు పనులను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

నాడు నేడు పనులను వేసవి సెలవులు అయ్యేనాటికి పూర్తి చేయాలని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి విజయలక్ష్మి అన్నారు. మండల విద్యాశాఖాధికారి మేకల లక్ష్మీ నారాయణతో కలసి శనివారం స్థానిక కొత్తపేటలోని తాలూకా ఉన్నత పాఠశాలలో నాడు -నేడు అభివద్ధి పనుల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నాడు నేడు పథకానికి ఎంపికైన పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, సిఆర్పిలతో విజయలక్ష్మి బేటీ అయ్యారు. వేసవి సెలవులు పూర్తయ్యేనాటికి నాడు నేడు పనులు పూర్తయ్యేలా చూడాలని ఆదేశాలు జారీచేశారు. ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు, బిల్లుల అప్లోడ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్స్‌కు ఆదేశించారు. సమావేశంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి పిల్లి సుధాకర్, ఎఈ శ్రీనివాసరావు డిఇ రవీంద్ర, సైట్ ఇంజనీర్ నరేంద్ర, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో బాలికలే మొదటి స్థానం

పదిలో మండలంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

ప్రజాశక్తి -ప్రత్తిపాడు

పది ఫలితాలలో ప్రత్తిపాడు మండలంలోని అక్షయ విద్యాలయం పాఠశాల విద్యార్థి వేలగ తేజో తన్మయ 585 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. సరోజిని విద్యాలయం విద్యార్థి బి. పూజిత 583 మార్కులు, వెంకట నరసింహా 580 మార్కులు సాధించారు. శ్రీనివాస హై స్కూల్ డి.శ్రావణి 579 మార్కులు సాదించారు

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో యనమదల గ్రామానికి చెందిన అర్ హర్షిత్ 577 మార్కుల సాధించారు.. 576 మార్కులతో కె.పరమేశ్వరి ద్వితీయ స్థానం సాధించగా, ఎస్ నవీన్ రెడ్డి 575మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు.

పది ఫలితాల్లో వడ్డేశ్వరం జడ్‌పిహైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

పది ఫలితాల్లో వడ్డేశ్వరం జడ్‌పిహైస్కూల్ విద్యార్థుల ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సుబ్బారావు తెలిపారు. విద్యార్థిని నాగలక్ష్మి 588 మార్కులు సాధించిందని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన నాగలక్ష్మిని ఉపాధ్యాయులతో కలసి శాలువా కప్పి అభినందించారు. మరో విద్యార్థిని పి. జాహ్నవికి 531 మార్కులు సాధించిందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు కాకుమాను జోజప్ప, బుజ్జిబాబు , వసంతరావు, డివి రమణమ్మలు అభినందించారు.

విద్యార్థి నాగలక్ష్మి

డిఎస్‌పిల నియామకం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఖాళీగా ఉన్న స్థానాల్లో పలువురు సబ్ డివిజన్లలో డి.ఎస్.పి.లను నియమిస్తూ డిజిపి కె.రాజేంద్రనాథ్ రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీచేశారు. విజయవాడ పశ్చిమ ఏసీపీగా ఉన్న బి. జనార్ధన్ రావును తెనాలి సబ్ డివిజన్ కు, వి.ఆర్ లో ఉన్న కేవీ మహేష్ ను నరసరావుపేటకు, జమ్మలమడుగులో ఉన్న బి.ఉమామహేశ్వరరెడ్డిని గుంటూరు పశ్చిమకు, ఇంటిలిజెన్స్‌లో ఉన్న ఎం బాలసుందరరావును గుంటూరు ట్రాఫిక్ విభాగానికి బదిలీ చేశారు. గుంటూరు విజిలెన్స్‌లో ఉన్న డి.ఎస్.పి. చుండూరు శ్రీనివాసరావును ఒంగోలు దిశా విభాగంకు బదిలీ చేశారు. విఆర్‌లో ఉన్న కేసిహెచ్ రామారావును గుంటూరు దిశా పోలీస్ స్టేషన్‌కు డిఎస్పీగా నియమించారు.

కోర్సులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిని అభినందిస్తున్న సుందరబాలకృష్ణ, కాలేజి చైర్మన్ తదితరులు

ఐఐడిటి కోర్సులో కిట్స్ విద్యార్థులు ఉత్తీర్ణత

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థులు బ్లాక్‌బక్స్ సహకారంతో అంతర్జాతీయ ఐఐడిటి కోర్సులో ఉత్తీర్ణత సాధించారని కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఐఐడిటి తిరుపతి డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుందరబాలకృష్ణ, ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. సుందరబాలకృష్ణ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో వివిధ కళాశాలల నుండి విద్యార్థులు ఈ కోర్సు పూర్తి చేశారని, కానీ ఏపీలో కోర్సు పూర్తి చేసిన ఘనత కిట్స్‌కు దక్కిందని చెబుతూ యాజమాన్యాన్ని అభినందించారు. ఉద్యోగం సమయంలో ఇలాంటి కోర్సులో బాగా ఉపయోగపడతాయని చెప్పారు. కార్యక్రమంలో బ్లాక్ బక్స్ సిఇఒ తోటగ అనురాధ, డైరెక్టర్ రాజ్‌కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో తమ కళాశాల విద్యార్థులు ఐఐటిడి కోర్సులో ఉత్తీర్ణత సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాలేజి సెక్రెటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ హరిబాబు, కాలేజి ఉపాధి కల్పనాధికారి సిహెచ్.చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థినులతో డైరెక్టర్, ప్రిన్సిపాల్

ప్రాంగణ ఎంపికల్లో అభ్యుదయ విద్యార్థినులు ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక లక్ష్మీపురంలోని అభ్యుదయ మహిళా కళాశాలలో జరిగిన మెడీ ఇన్సూరెన్స్ సంస్థ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో కళాశాల డిగ్రీ విద్యార్థినులు 44 మంది ఎంపిక అయ్యారని డైరెక్టర్ బి.శివరామకృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ బి.రోహిణిదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను వారు అభినందించారు.

టెన్త్ ఫలితాల్లో భాష్యం జయకేతనం

ప్రజాశక్తి-గుంటూరు : పదో తరగతి ఫలితాల్లో భాష్యం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని భాష్యం ఛైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. శనివారం చంద్రమౌళీనగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎం.సాకేత్‌రామ్ కమల్ 596, ఎస్.సాయిమణికంఠ కార్తికేయ 595, కె.యశ్వంత్ 594, వి.మహేష్‌చంద్ర 593, ఆర్.తరుణ్‌సాయి 593, ఎస్.సాయిసందీప్ 593, సిహెచ్ సాత్విక 593 వంటి అత్యుత్తమ మార్కులతోపాటు, 8 మంది 592, ముగ్గురు 591, పదిమంది 590 మార్కులు సాధించి ప్రతిభ చూపారన్నారు. ఇంతటి ఘన విజయానికి తోడ్పడిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావు అభినందనలు తెలిపారు.

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో భాష్యం చైర్మన్

టెన్త్ ఫలితాల్లో జైన్ ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక సంగడిగుంటలోని జైన్ హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఎప్పటిలాగే విజయకేతనం ఎగురవేశారని జైన్ హైస్కూల్ డైరెక్టర్ యండి.మున్ను అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యా యుల్ని శనివారం పాఠశాల ప్రాంగణం అభినందించారు. ఎం.చైతన్యలక్ష్మి 579, కీర్తి 577, ఎస్.స్వరూపరాణి 565, వి.మహాలక్ష్మి 562, ఎస్‌కె.అతావుల్లా 557 మార్కులు సాధించారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.కనకదుర్గ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో డైరెక్టర్ మున్ను

సాయి ఆదిత్య స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక రింగురోడ్డులోని సాయి ఆదిత్య స్కూల్ పదో తరగతి ఫలితాల్లో డి.ప్రవీణ్ 580 మార్కులతో మొదటి స్థానంలో నిలిచాడని స్కూల్ డైరెక్టర్లు మోదేపల్లి రవీంద్రబాబు, సూరే రామ్మోహనరావు తెలిపారు. ఇంకా ఇతర విద్యార్థులు 579, 577, 571 వంటి ఉత్తమ మార్కులు సాధించారన్నారు. ఆయా విద్యార్థులను డైరెక్టర్లలతోపాటు ప్రిన్సిపాల్ సుజాత, ఎజిఎం రామకృష్ణారెడ్డి, ఇన్‌ఛార్జ్‌లు సుబ్బారాయుడు, కృష్ణారావు, పూర్ణయ్య అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ తదితరులు

రాష్ట్ర స్థాయిలో సత్తాచాటిన వివేక విద్యార్థులు

ప్రజాశక్తి-తెనాలి: పదోతరగతి ఫలితాల్లా పట్టణానికి చెందిన వివేక విద్యార్థులు రాష్ట్రస్థాయిలో సత్తా చాటారు. వివేక విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణరావు ప్రతిభ చూపిన విద్యార్థులను అభింనదించిన అనంతరం వివరాలు వెల్లడించారు. 600 మార్కులకు వి.జ్ఞానకార్తీక్, కె.సింహిక 589 మార్కులు సాధించారు. వీరికి తోడు మరో 12 మంది విద్యార్థులు 580కి పైబడి మార్కులు సాధించారు. సరస్వతి 588, ఎన్ లక్ష్మీమౌనిక, శశిప్రియ 585, జ్ఞానశ్రీ, సాఫియా 584, కార్తీక్, నవ్యశ్రీ, నిఖిత, బ్రహ్మారెడ్డి 582, సమీహ, ఆయేషా 581, శ్రీనిజ 580 మార్కులు సాధించి వివేక విద్యాసంస్థలకు, తెనాలి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. మరో 18 మంది విద్యార్థులు 570 మార్కులకు పైబడి సాధించారు. పరీక్షకు హాజరైన వారిలో 50శాతం విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. విద్యార్థులను జ్ఞాపికలతో వివేక బృందం అభినందించింది. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కె.రామరాజు, ప్రిన్సిపాల్ రాధాకృష్ణమాచారి, మురళి, శంకరరావు, రాంబాబు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో డైరెక్టర్ వీరనారాయణరావు తదితరులు

విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్, తదితరులు

టెన్త్ ఫలితాల్లో ప్రజ్ఞా స్కూల్ సత్తా

ప్రజాశక్తి-గుంటూరు

10వ తరగతి ఫలితాలలో ప్రజ్ఞా పాఠశాల విద్యార్థులు 96శాతం పైగా ఫలితాలతో సత్తా చాటారని పాఠశాల కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్, ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ పాఠశాలలో జరిగిన విద్యార్థుల అభినందన సభలో కరస్పాండెంట్ చక్రనాగ్ మాట్లాడుతూ సిహెచ్ నాగవంశీ 581 మార్కులు తో టాపర్‌గా నిలిచాడని, సయ్యద్ యాస్మిన్, షేక్.అంజన్, వి.రకియా, ఏ.హేమంత్ గోపి, శ్రావణి, షేక్.జాస్మిన్, ఏ బద్రీలు 500లకు పైగా మార్కులు సాధించారని వివరించారు.

విద్యార్థులను అభినందిస్తున్న కార్పొరేటర్, స్కూల్ డైరెక్టర్ తదితరులు

టెన్త్ ఫలితాల్లో సుమేధ ప్రభంజనం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధ హైస్కూల్ పదో తరగతి ఫలితాల్లో విజయభేరి మోగించింది. కుసుమకుమారి 593 మార్కులతో ప్రథమ స్థానం సాధించిందని పాఠశాల డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మొత్తం 56 మందికిగాను 25 మందికిపైగా 500 మార్కులు సాధించారన్నారు. 51 మంది ప్రథమస్థానంలో, 4గురు ద్వితీయ స్థానం సాధించారన్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను స్థానిక కార్పొరేటర్ పడాల సుబ్బారెడ్డి, డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాంబాబు, విజేతలను పుష్పగుచ్ఛాలతో అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్, ప్రిన్సిపాల్ తదితరులు

గీతాంజలి స్కూల్ విజయఢంకా

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక రామిరెడ్డి నగర్, ఏటిగ్రహారంలోని గీతాంజలి హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని స్కూల్ డైరెక్టర్ షేక్. హుస్సేన్ తెలిపారు. దొంతి రెడ్డి. సంతోష్ రెడ్డి 583 మార్కులు, ఆర్.హర్షిత 571, షేక్. బాజీసైదా 553, పి. దుర్గా భవాని 551, 500 మార్కులకుపైగా పదిమంది విద్యార్థులు సాధించారని, గణితం, సైన్స్‌లో 100కు100 మార్కులు వచ్చాయని తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు డైరెక్టర్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ షేక్. షాబాద్ పాల్గొన్నారు.

వైసిపిలో అసమ్మతి జోరు

వీక్షణం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపిలో గ్రూపు రాజకీయాలు జోరు పెరుగుతోంది. ఎన్నికల సంవత్సరం కావడంతో పార్టీ అధిష్టానం ప్రతి అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటోంది. అయినా నేతల వైఖరిలో మార్పు రావడంలేదు. గుంటూరు కార్పొరేషన్ పరిధిలో నాలుగు రోజుల క్రితం తూర్పు నియోజకవర్గం వైసిపి కార్పొరేటర్లు ఏకంగా ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా అభివృద్ధి పనులపై కమిషనరును కలవడం పార్టీలో కలకలం రేపింది. ఎమ్మెల్యే ముస్తాఫాను వ్యతిరేకిస్తున్న అనేక మంది అభివృద్ధి పనుల కేటాయింపులో తమకు అన్యాయం జరుగుతుందని వాపోయారు. వీరి వెనుక మేయర్ హస్తం ఉందని ముస్తాఫా వర్గం అనుమానం వ్యక్తం చేసింది. మేయర్‌కు, ముస్తాఫాకు మధ్య తీవ్ర అగాధం ఏర్పడింది. ముస్తాఫా కుమార్తె అధికారిక పర్యటనల్లో పాల్గొనడంపై కొంతమందినాయకులు తప్పుపడుతున్నారు. తనస్థానంలో తనకుమార్తె వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుందని ముస్తాఫా ఆరునెలల క్రితమే ప్రకటించారు. ఈనేపథ్యంలో గుంటూరులో పార్టీ పరిస్థితిపై రాజ్యసభ సభ్యులు, గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల కో-ఆర్డినేటర్ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి ఇద్దరినీ ఎదురెదురుగా కూర్చొబెట్టి గట్టిగా క్లాసు తీసుకున్నారు.మేయర్‌పై కొన్ని ఫిర్యాదులు చేసిన ముస్తాఫా ఈ భేటి నుంచి అర్ధాంతరంగా బయటకు వెళ్లిపోయారు. అలాగే మేయర్ కూడా తాజా పరిణామాలపై అయోధ్యరామిరెడ్డికి వివరణ ఇచ్చారు. కార్పొరేషన్‌లో పెరుగుతున్న అవినీతి, ఎక్కడ నిర్మాణాలు జరిగినా తమ సంగతి ఏమిటని కొంతమంది కార్పొరేటర్లు టౌన్ ప్లానింగ్ అధికారులపై వత్తిడి చేయడం, వారు అడ్డగోలుగా వ్యవహరిస్తుండటం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చిపెడుతోంది. ఈ అంశంపై నగరంలో ప్రజాప్రతినిధుల మధ్య విబేధాలు ఉన్నాయి. నగర పాలకసంస్థలో జరుగుతున్న అవినీతిపై ప్రభుత్వ పెద్దలు పలు మార్లు సీరియస్‌గా హెచ్చరికలు చేసినా మార్పు రావడం లేదు. ఈ అంశం కూడా అయోధ్య రామిరెడ్డి చర్చించినట్టు తెలిసింది. పొన్నూరు నియోజక వర్గంలో వైసిపిలో అసంతృప్తిగా ఉన్న వారిలో కొంత మంది ఇటీవల టిడిపిలో చేరారు. పెదకాకాని మండలంలో ఎక్కువ మంది టిడిపిలో చేరిన విషయం పార్టీ అధిష్టానం దృష్టికి వెళ్లింది. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి వ్యతిరేకంగా ఒక వర్గం నాయకులు పావులు కదుపుతున్నారు. దీంతో ఆయన కూడా మనస్తాపానికి గురయ్యారు. గడపగడప కార్యక్రమం, జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమంలో కూడా పూర్తిస్థాయిలో పాల్గొనలేదు. సత్తెనపల్లిలో మంత్రి అంబటి రాంబాబుకు వ్యతిరేకంగా ఒక వర్గం పావులు కదుపుతోంది. తాడికొండలో ప్రస్తుతం పార్టీ ఇన్‌ఛార్జి కత్తెర సురేష్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఒక వర్గం వేచిచూసేథోరణిలో ఉంది. ఎమ్మెల్యే శ్రీదేవిని సమర్ధించిన వారు, వ్యతిరేకించిన వారు సురేష్‌తో అంటీముట్టన్నట్టు వ్యవహరిస్తున్నారు. మళ్లీ మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్‌కు అవకాశం ఇస్తారని వారు ఆశగా ఎదురు చూస్తున్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దాలి గిరి వైసిపిలో కొనసాగుతున్నా వచ్చే ఎన్నికల్లో టిక్కెట్టు కోసం పలువురు నాయకులు రాజకీయకార్యకలాపాలు ఉధృతంగా నిర్వహించడం గిరికి మింగుడుపడటం లేదు.మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీకి పలువురు మంత్రులు, సీనియర్ నాయకులు మద్ధతు పలకడాన్ని గిరి జీర్ణించుకోలేకపోతున్నారు.

(ఎవిడి శర్మ)